
www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

శ్రీకాకుళం

బుధవారం 16 ఆగస్టు 2017

జాతీయ పతాకంతో విద్యార్థుల విన్యాసం



లోపలి పేజీల్లో



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి పితాని, కలెక్టర్, ఎస్పీ తదితరులు



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ

స్వచ్ఛమే లక్ష్యం



ప్రథమ బహుమతి సాధించిన డీఆర్‌డీఏ శకటం



ప్రసంగిస్తున్న మంత్రి పితాని

‘స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా... స్వర్ణాంధ్ర గమ్యంగా ముందుకు సాగుదాం. సమష్టిగా అభివృద్ధి సాధిద్దామ’ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సమష్టి కృషితోనే జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. నవ్యాంధ్ర ప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పని చేస్తోందని చెప్పారు. జిల్లాలో వ్యవసాయ రంగం ప్రగతికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్టు వెల్లడించారు.

- స్వర్ణాంధ్ర మన గమ్యం
- సమష్టి కృషితో సమగ్రాభివృద్ధి
- రెండంకెల వృద్ధికి ప్రణాళికలు
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి పితాని సత్యనారాయణ
- సమర యోధునికి మంత్రి పాదాభివందనం
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు
- ఆకట్టుకున్న శకటాలు





స్వాతంత్ర్యోద్యమ ఘట్టాన్ని స్మరింపజేసేలా...



థింసా నృత్యం చేస్తున్న మంత్రి పితాని, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, జడ్పీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, ఎమ్మెల్యే లక్ష్మీదేవి

ఉల్లి వస్తోంది

- సిక్కోలుకు కర్నూలు ఉల్లిపాయలు
- కిలో రూ.23కి విక్రయించనున్న ప్రభుత్వం
- ధర తగ్గే వరకూ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అమ్మకాలు
- శ్రీకాకుళం,ఆమదాలవలస రైతుబజార్లలో లభ్యం



(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి)

ఉల్లి ధరలు ఆకాశాన్నంటాయి. కోయ కుండానే కన్నీళ్లు రప్పిస్తున్నాయి. మొన్నటి వరకు కిలో రూ.13 వరకూ పలికిన ఉల్లి... ఏకంగా రూ.30కి - మిగతా 14లో

పోలీసు కావాలనుకొని...

తమ బిడ్డను పోలీసుగా చూడాలనుకున్న ఆ తల్లిదండ్రుల ఆశలను విధి చెరిపేసింది. ఆ ఇంటి దీపాన్ని ఆర్పేసింది. పొందూరు మండలం రాపాక పంచాయతీ ఇల్లయ్యగారిపేటకు చెందిన కొంచాడ వెంకటరావు విద్యుత్ షాక్‌తో కన్నుమూశాడు.



3లో

వెంకటరావు మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

వేరే దారి లేక... అంబులెన్స్ రాక...

ఓ వైపు గర్భిణికి ప్రసవ వేదన..మరోవైపు 108 వాహనం రావడానికి వీలులేని రహదారి. తప్పనిసరి పరిస్థితిలో ఆ గ్రామస్థులు తలోచేయి వేశారు. మూడున్నర కిలోమీటర్ల దూరం డోలీపై ఆమెను తీసుకెళ్లారు. అప్పటికే అలసిపోయిన వారు కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. ఇంతలోనే ఆ గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



బిడ్డతో సవర రాధ

14లో



ప్రతిభకు ప్రశంస

జిల్లా ఇన్‌చార్జి మంత్రి పితాని సత్యనారాయణ నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న టెక్కలి, పాలకొండ రెవెన్యూ డివిజన్ అధికారులు రామ్మోహన్‌రావు రవి, అప్పారావు, సావిత్రి, కాళీప్రసాద్, కోటేశ్వరరావు, రామారావు , రమణయ్య, అప్పలరాజు, కల్యాణ్‌చక్రవర్తి, గోపాలరత్నం



సింహాచలం, రమేష్, భూసేకరణ విభాగ అధికారి, సత్యనారాయణ, పోలీసు సిబ్బంది ఉషాకిరణ్, గణేష్, భుజంగరావు , రాజేష్ , రమణ, పాపారావు, దుర్గారావు, చంద్రబాబు, లక్ష్మనాయుడు



పోలీసు సిబ్బంది రమణ, తేజేశ్వరరావు, సూర్యనారాయణ , సుబ్రహ్మణ్యం, వాణిశ్రీ, రతి, జీవీ రెడ్డి, నర్సింహులు, సన్యాసిరావు, రమణ, లిల్లీబాయి, సురేష్



పోలీసు సిబ్బంది గౌరీశంకరరావు, జయశ్రీ, రమణ భాగవతరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గణపతిరావు, రఘు, భూలోక సుజాత, నరసింహం, వీర్రాజు , పట్నాయక్



మురళి, అప్పారావు, సురేష్‌కుమార్, వెంకటరమణ , సత్యం, లక్ష్మణరావు నరేష్‌కుమార్ , రామచంద్రరావు సురేష్‌కుమార్ , మలేరియా శాఖ సిబ్బంది వెంకటరావు , విద్యాశాఖ సిబ్బంది తేజేష్‌కుమార్, సుధాకర్



విద్యాశాఖ సిబ్బంది శాంతారావు , రామారావు, ప్రశాంత్ , భాస్కరరావు, కూర్మారావు, జిల్లా వయోజనవిద్య సిబ్బంది సుధాకర్, సర్వశిక్షఅభియాన్ సిబ్బంది గణపతిరావు , రామనాథం, పద్మావతి



బీసీ కార్పొరేషన్ రమ్య, శంకరరావు, ప్రకాష్‌రావు, అడిట్‌శాఖ చంద్రశేఖర్ , భారతి ,గ్రంథాలయ సిబ్బంది వైకుంఠరావు , గణేష్‌బాబు, నీలమ్మ ,భూగర్భజలాలశాఖ సిబ్బంది కిరణ్ , కృష్ణారావు, మెప్మా శారదావాణి , పౌరసరఫరా అధికారి హరిశ్చంద్రుడు



రవాణాశాఖ సిబ్బంది గోపీకృష్ణ, రామునాయుడు, దేవాదాయశాఖ లక్ష్మి, సర్వే అండ్ ల్యాండ్ జగన్మోహనరావు, సాంఘిక సంక్షేమశాఖ సుజాత, ప్రసన్నకుమార్, కార్మికశాఖ విజయ్‌కుమార్, దుర్గ, పశుసంవర్ధకశాఖ రాజాతిమ్మరెడ్డి, తిరుపతిరావు,డ్వామా రమణమ్మ , రమణమూర్తి



సత్యనారాయణ, పాండురంగనాథం , వెంకటేష్, సింహాద్రి, జయవాణి , కిరణ్, బాబ్జి, ఉమాపతి, పాపారావు, కృష్ణంరాజు , రవికుమార్, అప్పలనాయుడు



జాన్‌విక్లిఫ్, రమేష్, హేమలత, సింహాచలం , కేశవయ్య, నాగేశ్వరరావు , సతీష్‌కుమార్, శ్రీనుబాబు, సత్యనారాయణ భీమారాజు



రవికుమార్, జగ్గునాయుడు, జగదీశ్వరి , శంకరరావు, పద్మావతి , విజయ్‌కుమార్ , ఉగాది , గిరి , మోహనరావు, అసిరినాయుడు, లావణ్య, వైకుంఠరావు

వాకింగ్‌కు వెళ్లి వస్తూ..

● విద్యుదాఘాతంతో యువకుడు మృతి
● ఇల్లయ్యగారిపేటలో విషాదం


మృతిచెందిన వెంకటరావు

పొందూరు : జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఎన్నో కలలు కన్నాడు ఆ యువకుడు. ఆ కల నెరవేరకుండానే మృత్యువు విద్యుత్ రూపంలో కబ ళించింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమో, విధిరాతో ఆ ఇంటిలో విషాదం నింపింది. ఉదయం మార్నింగ్‌వాక్‌కు వెళ్లిన యువకుడు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం రాపాక పంచాయతీ ఇల్లయ్యగారిపేటకు చెందిన కొంచాడ వెంకటరావు (22) డిగ్రీ వరకు చదువుకున్నాడు. తమ గ్రామానికి చెందిన స్నేహితులు ఎస్సైలుగా ఉద్యోగాలు పొందడంతో ఎలాగైనా ఎస్సై లేదా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు అండగా నిలుద్దామనుకున్నాడు. ఉద్యోగ సాధనలో భాగంగా తెల్లవారుజామున మార్నింగ్ వాక్‌కు వెళ్లిన వెంకటరావు విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు షాక్‌కు గురయ్యారు. తమ కుమారుడు కనీసం కానిస్టేబుల్ ఉద్యోగమైనా సంపాదించి అందివస్తాడనుకున్న తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చాడు. ప్రభుత్వ కొలువు సాధించి మంచి ప్రయోజకుడవుతాడని ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు తమ కుమారుడు ఇకలేడన్న వార్త తెలియడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అప్పటివరకు రన్నింగ్ చేసిన తమ స్నేహితుడు అంతలోనే అందనంత దూరాలకు వెళ్లిపోయాడన్న వార్త స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు ఎప్పటిలాగే మంగళవారం ఉదయం వెంకటరావు రన్నింగ్‌కు వెళ్ళాడు. తిరిగి వస్తుండగా తమ పొలం మీద నుంచి వెళుతున్న విద్యుత్ వైర్లుమీద తాటికొమ్మ పడి ఉండడాన్ని గమనించాడు. పంటకు ఎక్కడ నష్టం జరుగుతుందోనని తాటికొమ్మను తీయబోయాడు. ముందు రోజు వర్షం పడడంతో ఆ కొమ్మకు విద్యుత్ ప్రసరించింది. దీనిని గమనిం చని వెంకటరావు దానిని తీయడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఎస్ఐ బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం


ముువ్వల సందీప్ మృతదేహం

నువ్వలరేవు(వజ్రపుకొత్తూరు): నువ్వలరేవు ఉప్పు తీరంలో సోమవారం స్నానాలకు వెళ్లి నీటి ఉధృతిలో కొట్టుకుపోయిన మువ్వల సందీప్ మృతదేహం మంగళవారం ఉదయం లభ్యమైంది. రాత్రంతా సందీప్ కోసం గాలింపు చేసినా ఎలాంటి ఆచూకీ లభ్యం కాలేదు. ఆటుపోటుల్లో భాగంగా మంగళవారం ఉదయం ఏటి ఒడ్డుకు మృతదేహం కొట్టుకువచ్చినట్లు స్థానికులు తెలిపారు. ఏఎస్ఐ భాస్కరరావు ఆధ్వర్యంలో శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కిడ్నీ వ్యాధులపై పరిశోధనలను బహిర్గతం చేయొద్దు

● ప్రభుత్వానికి నివేదించండి ● ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దు ● ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ విజ్ఞప్తి


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్

కవిటి రూరల్: ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధులపై ఎవరు పరిశోధనలు చేసినా ఆహ్వానిస్తాం... కానీ పరిశోధనల సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఇచ్ఛాపురం శాసనసభ్యుడు డాక్టర్ బెందాళం అశోక్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన కవిటి మండలం రామయ్యపుట్టుగలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్దానంలో కిడ్నీ వ్యాధులకు 'ఇకోలి' బ్యాక్టీరియా కారణమని ఏయూ సైన్స్ విభాగం ప్రొఫెసర్ డీఈ బాబు పరిశోధనలో తేలినట్టు ఇటీవల పత్రికల్లో రావడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకురాకుండా పత్రికల్లో కథనాలు రావడంతో ఈ ప్రాంతీయులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఇప్పటికే ఉద్దానంలో విధులు నిర్వర్తించేందుకు అధికారులు ముందుకురావడం లేదన్నారు. ఇకోలి బ్యాక్టీరియా ఉద్దానంలో పండించే కొబ్బరి, పనస, మునగ పంటలతో పాటు నాటుకోళ్లు, ఊటనీరులో జీవించే చేపల వల్ల సోకుతుందని ప్రకటించడం బాధాకరమన్నారు. రెండు శతాబ్దాలుగా కొబ్బరి పంట సాగుచేస్తున్నారని...ఇక్కడ పండించిన పంటను ఉత్తరాది రాష్ట్రాలకు తరలిస్తుంటారని...ఈ లెక్కన అక్కడ కూడా వ్యాధి సోకాలి కదా అని ప్రశ్నించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం అంతా వర్షాధారమేనని....మహేంద్రతనయ, బాహుదా నదుల్లో వచ్చే నీటితో కొబ్బరి, వరి సాగుచేస్తుంటారని తెలిపారు. కానీ ఒక్క కొబ్బరి ద్వారానే 'ఇకోలి' సోకుతుందనడం సరికాదన్నారు. ఆరుబయట మలమూత్ర విసర్జన ద్వారా వైరస్ సోకుతుందని ప్రస్తావించారని... ఇటువంటి దురాచారం ఉన్న మాణిక్యపురం, తలతంపర గ్రామాల విషయాన్ని ప్రస్తావించకపోవడమేమిటని ప్రశ్నించారు. పరిశోధనను తప్పుపట్టడం లేదని... ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి తరువాత బహిర్గతం చేసివుంటే బాగుండేదని ఎమ్మెల్యే అశోక్ అభిప్రాయపడ్డారు.

టీడీపీ హయాంలోనే నష్ట నివారణ చర్యలు

మూడు దశాబ్దాలుగా వ్యాధి తీవ్రత అధికంగా ఉన్నా....టీడీపీ ప్రభుత్వమే వ్యాధి మూలాలను కనుగొని యుద్ధప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టిందని అశోక్ తెలిపారు. కుప్పం తరహా మినరల్‌వాటర్, డయాలసిస్ యూనిట్లు, పింఛన్లు వంటివి అందించిన విషయాన్ని ఎమ్మెల్యే అశోక్ గుర్తుచేశారు. అంతేకాకుండా దేశంలో ఉన్న దిగ్గజాలైన నెఫ్రాలిజిస్టులతో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈవ్యాధికి సంబంధించి ఏ ప్రకటనలు వెలువడినా ప్రజలు భయాందోళన చెందొద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమేష్, రైతులు బల్లెడ కృష్ణారావు, చిన్నబాబు, రమణ, బాస్‌దేవ్‌రౌళోలు పాల్గొన్నారు.

మళ్లీ రగడ

● పంట భూముల మట్టి తవ్వకమే ప్రధాన కారణం ● సమస్యలు పరిష్కరించకుండా తవ్వకం చేస్తే ఆందోళన తప్పదు


ఆందోళనకు దిగిన నిర్వాసితులు

హిరమండలం: నిర్వాసితుల గ్రామాలలో మళ్లీ రగడ రాజుకుంటుంది. పది రోజుల్లో సమస్యలు పరిష్క రిస్తామని చెప్పిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకుండా పంట పొలాల్లో మట్టి తవ్వకం పనులు చేపట్టడంపై నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీగా ఉన్న భూముల్లో రిజర్వాయర్ నిర్మాణానికి మట్టి సేకరించాలని చాలని పక్షంలో తమ భూములు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు. అయినప్పటికీ అవసరమైన చోట మట్టి సేకరించక తప్పదని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు తులగాం గ్రామం వద్ద చేపట్టిన మట్టి తవ్వకాలను నిర్వాసితులు అడ్డుకొని ఆందోళనకు దిగారు. వంశధార రిజర్వాయర్ గట్టు నిర్మాణానికి కావలసిన మట్టిని సేకరించేందుకు మండలంలో తులగాం గ్రామం వద్ద పంట భూములలో మంగళవారం పనులు ప్రారంభించారు. దీంతో గ్రామస్థులు మూకు మ్మడిగా చేరుకుని పనులు అడ్డుకొని ఆందోళనకు దిగారు. ఈ సమయంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మట్టిని సేకరించేందుకు మా పంట భూములే ఉన్నాయా అని అధికారులను నిలదీశారు. ఈ సమయంలో నిర్వాసితులు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

● **నిర్వాసితులతో అధికారులు చర్చలు**

నిర్వాసిత ప్రతినిధులతో స్థానిక తహసీల్దారు కార్యాలయంలో అధికారులు సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపారు. అన్ని నిర్వాసిత గ్రామాలకు చెందిన పంట భూములు నుంచి మట్టి సేకరించడం జరుగుతుందని ఆర్డీఓ గున్నయ్య చెప్పారు. పంట పోలాలే నాశనం చేస్తూ మట్టి తవ్వకం పనులు చేయడానికి సిద్ధమైతే ఆందోళకు దిగక తప్పదని నిర్వాసితులు అన్నారు.దీంతో అధికారులు నిర్వాసిత గ్రామలలో పెండింగులో ఉన్న సమస్యలు గుర్తంచి వారం రోజులలో పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం తులగాం .గార్లపాడు గ్రామం వద్ద పనులు పరిశీలించారు.

అనుమానాస్పదస్థితిలో అమ్మన్న మృతి

కొత్తూరు: స్థానిక ఎస్సీ వీధిలో సోమవారం అర్ధరాత్రి చోడవరపు అమ్మన్న (69) అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. మృతురాలి కోడలు శకుంతల తన పిల్లలు అల్లరి చేస్తుండటంతో వారిని కొడుతున్న సమయంలో మనవళ్లను కొట్టవద్దని కోడలు శకుంతలను మందలించింది. ఇదే సమయంలో ఇరువురి మధ్య తోపులాట జరిగి ఆమె ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న రాయిపై పడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఇన్‌ఛార్జి సీఐ సూరినాయుడు, ఎస్ఐ విజయ్‌కుమార్‌లు మంగళవారం సంఘటనా స్థలానికి చేరుకొని అమ్మన్న మృతిపై ఆరా తీశారు. కోడలు శకుంతల అత్త అమ్మన్నను బలంగా నెట్టడంతోనే మృతి చెందినట్టు ఎస్ఐ చెప్పారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఒంకులూరులో పూర్వ విద్యార్థుల సందడి

ఒంకులూరు(వజ్రపుకొత్తూరు): మండలంలోని ఒంకులూరు హైస్కూల్‌లో 1994-95 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన 23 మంది విద్యార్థులు మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని సందడిచేశారు. పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అప్పటి, ప్రస్తుత ఉపాధ్యాయులను, సర్పంచ్ రామలక్ష్మి, వైస్ ఎంపీపీ దాసరి జేజేరావు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను సన్మానించారు.కార్యక్రమాలు నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని చెప్పారు. కార్యక్రమంలో శంకరరావు, సావిత్రి, జి.కిషోర్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు


గోపూజ చేస్తున్న మహిళలు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

మందస:మందస రాజగోపాలస్వామి ఆల యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి మంగళవారంఘనంగా నిర్వహించారు. ఎంసీహెచ్ శ్రీనివాసరావు దంపతులు అర్చకుడు నిర్మల పాణిగ్రాహి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా రాజగోపాల్ అన్నదానం చేపట్టారు. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. అలాగే వరహాస్వామి ఆలయంలో అన్నదానం నిర్వహించారు. సమరసతసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోపూజ, కోలాటం జరిగాయి.కార్యక్రమంలో డివిజన్‌ప్రచారక్ యోగా చంద్రశేఖర్, బెస్త కామేశ్వరరావు, సీతారామశర్మ, జగన్నాధబెహరా, రామ బ్రహ్మారెడ్డి, చిన్నయ్య పాల్గొన్నారు.

చిన్నబాహాడపల్లిలో...

హరిపురం: మందస మండలంలోని చిన్నబాహాడపల్లి, మందస, ఉగ్రవాణిపేటల్లో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు జరిపారు. ఆలయంలో అర్చకులు నిర్మలా పాణిగ్రాహి శాంతిహోమం నిర్వహించారు. బహాడపల్లిలో మామిడి కృష్ణారావు, ఉగ్రవాణిపేటలో ఎంపీటీసీ తులసీరావు ఆధ్వర్యంలో ఉట్టిసంబరం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వివిధ వేషాధారణలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో అందాల సుందరరావు, డొంబురు, సార దూర్వాసులు, భాస్కరరావు పాల్గొన్నారు.


వివిధ వేషధారణలతో చిన్నారులు

పాఠశాల అభివృద్ధికి కృషి

బెజ్జివానిపేట(పూండి): పల్లివూరు పంచాయతీలో ఉన్న బెజ్జివానిపేట పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి డాక్టర్ దున్న కృష్ణారావు తెలిపారు. బెజ్జివానిపేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీ, సర్వేపల్లి రాధాకృష్ణన్, వివేకానంద విగ్రహాలను ఆవిష్కరించారు. పల్లివూరు పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు నూకల తులసీరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాడరేవు కృష్ణమూర్తి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నూకల వెంకట్రావు, సైని రామారావు, బెజ్జి మోహనరావు, సైని నారాయణ, నూకల కేశవరావు, బత్తిని భాస్కరరావు, బెజ్జు అప్పారావు పాల్గొన్నారు. హుకుంపేట పాఠశాల ఆవరణలో ఎంపీటీసీ సభ్యుడు వెంకటరత్నం,మంచినీళ్లపేటలో సర్పంచ్ గుల్ల చిన్నారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా, కార్మిక సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.

హరిపురం:మందస ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ దాసరి జయలక్ష్మి తాతారావు, పోలీస్‌స్టేషన్‌ఆవరణలో ఎస్‌ఐ రవికిరణ్, హరిపురం, సొండిపూడి, జీఆర్‌పురం, బహాడపల్లి, లోహరిబంద, అంబుగాం, బేతాళపురం జడ్పీ పాఠశాలల్లో సర్పంచ్‌లు మేకల గౌరి, ఇళ్ల శుభలక్ష్మిషన్ముఖరావు, కర్రి గోపాలకృష్ణ, డొక్కరి ధనలక్ష్మి, దాసరి జయలక్ష్మి, అందాల కుందనం, కారి ఈశ్వరరావు, మజ్జి లతలు జాతీయ జెండా ఎగురవేశారు. శాతవాహన, సిద్ధార్థా, ఆదిత్యా, కుమార్ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లఆధ్వర్యంలో, మందస రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ఆధ్వర్యంలో పాస్టర్ డి.సత్యం, కుంటికోట నారాయణ హైస్కూలో గుంట శంకరరావు, జార్జ్‌మెమోరియల్, శంకర్ విద్యాకేంద్రం, గీతం,వివకనందా హైస్కూల్‌లో జెండా ఆవిష్కరించారు. హరిపురం సీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పుల్లా వాసు జెండా ఆవిష్కరించారు.

ఆశ్రమాల్లో పాఠశాలల్లో...

మందస మండలంలోని పట్టులోగాం, కిల్లోయి, బుడంబో, చిన్నకోష్ఠ, చీపి గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలు ఆకట్టుకున్నాయి. ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, పదోతరగతి విద్యార్థులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో చేతి గడియారాలు అందజేశారు. ఉపాధ్యా యులు హరికృష్ణ, ఆర్‌సీరెడ్డి, గాయత్రిప్రదాన్, చలపతిరావు, సురేష్‌పాల్గొన్నారు.

ఏపీఆర్‌స్కూల్‌లో..

మందసమండలంలోని రాధాకృష్ణాపురంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వై.యశోదలక్ష్మిఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, నాట్యం ఆకట్టుకున్నాయి.

హరిపురంలో...

హరిపురం బజారువీధి కూడలిలో ఉపసర్పంచ్ ఎరుకోల మోహనరావు మంగళవారం జాతీయజెండా ఆవిష్కరించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త వారణాసి అన్నాజీరావు, కనగల జగ్గారావు, పుల్లా వాసు, యతిరాజులు, గోపాలకృష్ణ పాల్గొన్నారు. అలాగే హరిపురం సీహెచ్‌సీ, మందస పీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పుల్లా వాసు, డొంకూరు తిరుపతిరావు, సిరిపురం, బుడంబో ఆసుపత్రిలో జాతీయజెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో వైద్యులు ఆర్.చిన్నంనాయుడు, కృష్ణారావు, రోజారాణి, పాల్గొన్నారు.

సమరయోధుల త్యాగాలు మరువలేం: ఎమ్మెల్యే

మందస:స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివనిఎమ్మెల్యే గౌతుశివాజీ తెలిపారు. మందస తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జాతీయజెండాఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు సవరకు మారి, తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు, ఎంపీడీవో పి.చంద్రకుమారి, టీడీపీ మండలాధ్యక్షుడు దాసరి తాతారావు, కార్యదర్శి రట్టి లింగరాజు, సర్పంచ్ డొంకూరు త్రివేణి పాల్గొన్నారు. ఎస్‌పీఎస్‌ఎం పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు ఎం.శ్రీలత,హెచ్‌ఎం. దుర్గాప్రసాద్‌పట్నాయక్, రైల్‌వే పాఠశాలలో కె.పూర్ణచంద్రరావు, అనురాధ, వివేకానంద విద్యానికేతన్‌లో డైరక్టర్ ఎం.కుమారస్వామి, డీసీసీబీ బ్రాంచ్ ఆవరణలో ఎం.తులసీభాయి జాతీయజెండా ఎగురవేసారు. మాజీ ఎమ్మెల్సీ మజ్జి శారద జెండా ఎగురవేశారు.


మందస తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శివాజీ




ఏపీఆర్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ యశోదలక్ష్మి, మందస ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దాసరి జయలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ మజ్జి శారద జెండా ఎగురవేస్తున్న దృశ్యం

వాడవాడలా జాతీయ పతాకావిష్కరణ

వజ్రపుకొత్తూరు: స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో ఎంపీపీ వసంతరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణయ్య, ఎంపీడీవో తిరుమలరావు, ఎంఈవో కృ ష్ణప్రసాద్, డీటీ అప్పలస్వామి పాల్గొన్నారు.వజ్రపుకొత్తూరు పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు ఇరోతు హేమంతరాజు జెండా ఎగురవేశారు.నగరంపల్లి హైస్కూల్‌లో సర్పంచ్ దువ్వాడ విజయలక్ష్మి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరు విద్యార్థులకు తన భర్త దువ్వాడ రమణారావు చౌదరి జ్ఞాపకార్థం రూ.ఐదు వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దువ్వాడ వెంకటకుమార్ చౌదరి, దు వ్వాడ అప్పారావు ఉన్నారు. చినవంక పంచాయతీ కార్యాలయం వద్ద దువ్వాడ శార్వాణి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెయ్యి శ్రీనివాసరావు, మదనాల ప్రకాశరావు, మాజీ సర్పంచ్ దువ్వాడ శంకరరావు ఉన్నారు. అక్కుపల్లి హైస్కూ ల్ ఆవరణలో మహాత్మాగాంధీ, భగత్‌సింగ్ విగ్రహాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాస హైమావతి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సూరాడ మోహనరావు, పాఠశాల హెచ్‌ఎం కళ్యాణి, శ్రీరామ సేవా సంఘం అధ్యక్షులు బర్రి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



చినవంక , వ జ్రపుకొత్తూరులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దువ్వాడ శార్వాణి.ఎంపీపీ వసంతరావు


నగరంపల్లి హైస్కూల్‌లో జరిగిన జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్న దువ్వాడ వెంకటకుమారచౌదరి

దేశభక్తి గేయాల పోటీలు విజేతలు వీరే

కాశీబుగ్గ: స్థానిక కళాస్రవంతి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీగురుకుల పాఠశాలలో నిర్వహించిన పలాస మండల స్థాయి దేశభక్తిగేయాల పోటీల్లో బాలికల విభాగంలో కె.హర్షిత, కె.కావ్య, భవానీ ప్రథమ,ద్వితయ,తృతీయ స్థానాలు, బాలుర విభాగంలో జి.మణిసూర్య, దిలీప్‌కుమార్‌పాత్రో, ఎస్.రాజేష్ ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి కళాస్రవంతి వ్యవస్థాపక అధ్యక్ష,కార్యదర్శి బూర్జి కోటేశ్వరరావు, ఇప్పిలి ఏకాహం బహుమతులు ప్రదానం చేశారు. న్యాయనిర్ణేతలుగా బోయిన రమణమూర్తి, ఎల్.ప్రకాశరావు వ్యవహరించారు. కార్యక్రమంలో కె.అశోక్‌వర్ధన్, ఎస్.నరేంద్రనాథ్, లోకేష్, రఘురామ్, మంజుల, జీఎస్.ప్రకాశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

ఘనంగా జంట పట్టణాల్లో స్వాతంత్ర్య దినోత్సవం

పలాస-కాశీబుగ్గ జంటపట్టణాలు, పలాస మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.

పలాస: పలాస తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి జెండా ఎగురవేశారు.ఉదయపురం యూపీ స్కూల్‌లో మున్సిపల్ వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్త సుడియా సురేష్ కుమార్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొవ్వూరు సురేష్‌కుమార్, పట్టమాధవరావు, మధుసూధనరావు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కోత పూర్ణచంద్రరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ పి.జగన్మోహనరావు, లొడగల కామేశ్వరరావుయాదవ్ పాల్గొన్నారు. కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ సురేష్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో పి.సూర్యనారాయణ, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద పీవో రాజరాజేశ్వరి, అటవీశాఖాకార్యాలయం వద్ద రేంజర్ అరుణ్‌ప్రకాశ్, రైల్వేకాలనీ ఇనిస్టిట్యూట్ వద్ద కార్యదర్శి ఎస్.రాజశేఖర్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా ప్రిన్సిపాల్ ఎం.రాజగోపాలరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. లిటిల్‌కిడ్స్ ప్లే స్కూల్‌లో ప్రిన్సిపాల్ బోర శిరీషరెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. టైమ్‌కిడ్స్ ప్రీస్కూల్‌లో డైరక్టర్ సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రఘురెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



150 అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న కాశీబుగ్గ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు

150 అడుగుల జాతీయపతాకం:

జంటపట్టణాల్లో కాశీబుగ్గ శ్రీచైతన్య స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు150 అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని నినాదాలతో ఆకట్టుకున్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ కళ్యాణచక్రవర్తి

విద్యాసంస్థలు..కార్యాలయాల్లో...

కాశీబుగ్గ: స్థానిక నారాయణదొర విద్యాసంస్థల్లో సంస్థ డైరెక్టర్ హనుమంతు వెంకట్రావు దొర జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా కళాశాల ప్రిన్సిపాల్ షణ్ముఖరావు పాల్గొన్నారు. చినబాడం శ్రీసాయిశిరీష హైస్కూల్‌లో సంస్థ డైరెక్టర్ కవిటిభారతి, ఎస్‌బీఎస్ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ వెంకట్రావు, బీఈటీ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ ఎస్.ప్రసాదరావు, నారాయణ విద్యా సంస్థల్లో ఏజీఎం బలగ తిరుపతిరావు, శ్రీమేధా కళాశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత తమ్మినాన వాసుదేవరావు ఆవిష్కరించారు. మదర్ థెరస్సా హైస్కూల్‌లోవైద్యుడు హరిరాజ్‌కుమార్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా, మున్సిపల్ మాజీచైర్మన్ వజ్జబాబూరావు, ప్రిన్సిపాల్ వజ్జ గంగాభవానీ పాల్గొన్నారు. గౌతమ్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్‌పాత్రో, లయన్స్‌క్లబ్‌లో మాజీ లయన్స్‌గవర్నర్ డాక్టర్ కణితి విశ్వనాథం జాతీయజెండా ఆవిష్కరించగా, క్లబ్ అధ్యక్షుడు వి.వెంకట్రావు పాల్గొన్నారు. మాజీ సైనిక సంక్షేమసంఘ భవనం వద్ద సంఘ అధ్యక్షుడు ఆనందరావు, సబ్‌ట్రెజరీ కార్యాలయం వద్ద ఉపఖజనాధికారి పి.సావిత్రి, ఎస్ఎఫ్ఎస్ స్కూల్, మొగిలిపాడు అభ్యుదయ యూత్ కేంద్రం వద్ద కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దున్నవాసుదేవ్, ఒడియా ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ ఎస్.మోహనరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.



విజేతలతో నిర్వాహకులు

ఆహ్వానిత షటిల్ బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతుల ప్రదానం

రైల్వేకాలనీ(పలాస): పలాస రైల్వేకాలనీ ఇనిస్టిట్యూట్‌లో వైట్‌గోల్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహ్వానిత షటిల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో సీనియర్ విభాగంలో సోమేష్, మోహన్(చాపర), వెంకట్,శ్రీకాంత్(పలాస), సోము, శ్రీకాంత్(కవిటి), మన్మథరావు,రమేష్(పలాస), జూనియర్ విభాగంలో హర్ష విజేతగా నిలిచారు.ఈ సందర్భంగా పాల్గొన్న ఆర్‌పీఎఫ్ ఓసీ దిలీప్‌కుమార్ విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు, ఇనిస్టిట్యూట్ కార్యదర్శి సిర్ల రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ జి.జోగారావు, బివి.రమణ, శంకర్, రమేష్, నాని, మధు, చిరంజీవి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి వరద ఇసుక



బాతుపురం వద్ద రోడ్డుపై ఇసుకను ట్రాక్టర్‌లో ఎత్తుతున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: వరదనీటితో రోడ్డుపైకి చేరుతున్న ఇసుకకు గిరాకీ నెలకొంది. కొంతమంది యజమానులు ఈ ఇసుకను ట్రాక్టర్లలో ఎక్కించుకొని ఇళ్ల నిర్మాణాలకు ఉప యోగిస్తున్నారు. బాతుపురం పంచాయతీ పరిధిలో గల ఆర్‌అండ్‌బీ రోడ్డుపై పలు చోట్ల ఇసుక ఉండడంతో ట్రాక్టర్లలో లోడ్డు చేసుకొని ఇళ్ల నిర్మాణదారులు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. గతఏడాది వరకూ ఈ ఇసుక గురించి, ఎవరు పట్టించుకునేవారు కాదని, ఈ ఏడాది ఒక్కసారి గిరాకీ నెలకొనడం విశేషం. నది, సముద్రతీరం ఇసుక తరలింపులో ఆంక్షలు ఉండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డుపై ఎత్తుకొని ఇంటి నిర్మాణాలకు అందిస్తున్నట్లు ట్రాక్టర్ యజమానులు చెబుతున్నారు.

చంద్రబాబును నమ్మే స్థితిలో ప్రజలు లేరు: సీదిరి

బ్రాహ్మణతర్లా(పలాస): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నమ్మే స్థితిలో ప్రజలు లేరని, ఏ ఎన్నికలు నిర్వహించినా వైసీపీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు.మంగళవారం పలాసమండలంలోని బ్రాహ్మణతర్లాలో వైసీపీ బూత్‌కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ రోజుకో వాగ్దానంతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తారు. అనంతరం బూత్‌కమిటీల ఎన్నిక జరిగింది. కార్యక్రమంలో పైల వెంకటరావు(చిట్టి), ఉంగ సాయికృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కర్ర గంగాధర్, ఎ.కృష్ణారావు, పి.మురళీ, పి.తారక, పి.దండాసి, పైల గాంధీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ అప్పలరాజు

లక్ష్యంతో ముందుకు సాగండి

సివిల్స్ టాపర్ గోపాలకృష్ణ

కాశీబుగ్గ: లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని సివిల్స్ టాపర్ రోణంకి గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక కీర్తనపంక్షన్ హాలులో నియోజకవర్గం పరిధిలో మెడిసిన్, ఐఐటీ సీట్లు సాధించిన ప్రతిభా విద్యార్థులకు మంగళవారం కళింగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతాత్కాలిక సంతోషాల కోసం కాలాన్ని వృథా చేయకుండా భవిష్యత్‌కు యువత బంగారుబాట వేసుకోవాలని సూచించారు.కృషి,పట్టుదలతో విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, సంక్షేమ సంఘ నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు, హెచ్.రామ్మోహన్‌దొర, ఎల్.వెంకటాచలం, కవిటి సూ రిబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వి. వెంకట్రావు, కంచరాన బుజ్జి, ఎన్.కోదండరామయ్య, బడగల మధు, హనుమంతు ప్రభాకరరావు, గుంట కోదండరావు, సనపల సింహాచలం, బల్ల చిట్టిబాబు, దువ్వాడ జనార్దనరావు పాల్గొన్నారు.



ప్రియాంకను సత్కరిస్తున్న కళింగ సంక్షేమ సంఘం నాయకులు

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఫిదా
రవిశంకర్-నక్షత్రం
భాస్కరరామ-
జయజానకి నాయక
శ్రీవెంకటేశ్వర-
నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ-లై

ప్రపంచానికే ఆదర్శంకండి

హైకోర్టు న్యాయమూర్తి శివశంకరరావు

పలాస: భారతీయులు ప్రపంచ దేశాలకు ఆదర్శం కావాలని హైకోర్టు న్యాయమూర్తి బి.శివశంకరరావు తెలిపారు. కాశీబుగ్గ ఎస్‌బీఎస్‌వైఎం డిగ్రీ కళాశాలలో జరిగిన స్వాతంత్రదినోత్సవంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సేవ చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వృత్తి, నడవడికే కాదు సంస్కారం, గొప్పతనం కూడా అలవర్చుకోవాలన్నారు. అనంతరం శివశంకరరావును కళాశాల డైరెక్టర్ బాలశివయోగింద్ర మహారాజ్ సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, వైస్‌ప్రిన్సిపాల్ ఎన్.శ్రీనివాసపట్నాయక్, అధ్యాపకులు అచ్యుతరావు, సురేష్,వ్యవస్థాపకులు ప్రదీప్‌పండా, శ్రీనివాస్‌పండా పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి శివశంకరరావును సన్మానిస్తున్న బాలశివయోగింద్ర

ఒడిశా

జోగిపాడులో 'స్వచ్ఛభారత్'

పర్లాకిమిడి:గజపతి జిల్లా జోగిపాడులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ ఉద్దేశాన్ని వివరించారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని గ్రామస్థులు కోరారు. గ్రామంలో చెత్త సమస్యపై పరిశీలించి అధికారులకు నివేదిక అందిస్తామన్నారు. అనంతరం 50మొక్కలను గ్రామపరిసరాల్లో నాటారు.

ఘనంగా కృష్ణాష్టమి

పర్లాకిమిడి: భారతీయ సంస్కృతిలో కృష్ణుడి పాత్ర కీలకమని మహంతరామానందమహారాజ్ తెలిపారు. పర్లాకిమిడిలో గల శిశుమందిర్‌లో కృష్ణాష్టమి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాఊయల ఊపి వేడుకలను ప్రారంభించారు. కృష్ణలీలలు, ఆయన మహాత్మ్యాన్ని, భారత యుద్ధంలో ఆయన చూపిన తీరుపై వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కృష్ణుని వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆశా లత పాల్గొన్నారు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

పర్లాకిమిడి: రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తిరుపతిబాలాజీ సాహు ఆరోపించారు. పర్లాకిమిడిలో జరిగిన రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రథమ సమావేశంలో రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న తొమ్మిది సమస్యలపై చర్చించారు. కాగా నూతన కార్యవర్గం ఏర్పాటుచేశారు.గజపతి జిల్లా మినిస్టీరియల్ సంఘ అధ్యక్షుడిగా జుధిష్టర్, ఉపాధ్యక్షుడిగా బీనకేతన్ దొళా యితో సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తరిణిసాహు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

పర్లాకిమిడి:గజపతి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పర్లాకిమిడి గజపతి స్టేడియంలో ఎస్సీ, ఎస్టీ శాఖమంత్రి రమేష్‌చంద్రమజ్జి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన దేశ స్వాతంత్రోద్యమంలో మహానీయుల త్యాగాలు, రాష్ట్రానికి సేవలందించిన మహారాజా కృష్ణచంద్రగజపతి, గోపబంధుదాస్‌ల సేవలను గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలో అగ్రగామిగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 8,500 ఆదివాసీ విద్యార్థులకు అన్ని రంగాల్లో ముందు ఉండేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పాఠశాలలకు చెందిన ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, పోలీసులు కవాతు నిర్వహించగా గౌరవ వందనాన్ని స్వీకరించారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయం, సరస్వతి విద్యాలయం విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కలెక్టర్ సుధామ్సుమోహన్‌శామల్, ఇన్‌చార్జి ఎస్‌పీ ఇంతియాజ్‌అలం, ఎమ్మెల్యే సూర్యారావు పాల్గొన్నారు.

పాఠశాలల్లో...

జిల్లాలోని పాఠశాలల్లో స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా నిర్వహించారు.గుసాని సమితిలో దవిడిగాం యూపీ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.పర్లాకిమిడి పట్టణంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు గాంధీ, నెహ్రూ, అబ్దుల్‌కలాం తదితర జాతీయ నాయకుల వేషధారణతో అలరించారు.బీజేపీ, కాంగ్రెస్ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు.

రాయగడ జిల్లాలో...

రాయగడ: రాయగడ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవం




పర్లాకిమిడిలో అవార్డు అందజేస్తున్న మంత్రి రమేష్‌చంద్రమజ్జి, రాయగడలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

వాడవాడలా నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, కార్మికసంస్థలు ప్రతినిధులు జాతీయజెండా ఆవిష్కరించారు.రాయగడ రవాణారంగ కార్యాలయంలో రవాణారంగ ప్రతినిధులు పతాకావిష్కరణ చేశారు. పాత్రికేయుల సంఘం కార్యాలయంతో సీనియర్ పాత్రికేయుడు నృసింగనాథ్‌పాడి పతాకావిష్కరణ చేశారు. జీసీడీ మైదానంలో గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి బిక్రంకేసరి అర్కు పతాకావిష్కరణచేసి కేడేట్ల నుంచి గౌరవవందానాన్ని స్వీకరించారు.

పాత్రికేయుల నిరసన

రాయగడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో పాత్రికేయులు నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక జీసీడి ఉన్నతపాఠశాల మైదానానికి వెళ్లిన పాత్రికేయులు,మీడియా ప్రతినిధులపై పోలీసులుప్రవేశద్వారం అడ్డుకొన్నారు. లోపల ఉన్న పాత్రికేయులు కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు తీయవద్దని అధికారులు మైక్‌లో ప్రకటించడంతో మైదానం నుంచి బయటకు వచ్చి నిరసనను తెలిపారు.దీంతో ఐజీసీ ఆర్‌కే నాయక్, సబ్‌కలెక్టర్ ప్రబీర్‌కుమార్‌నాయక్‌లు నచ్చజెప్పి ఆహ్వానించినా పాత్రికేయులు అక్కడ నుంచి వెళిపోయారు. కాగా స్వాతంత్ర్య దినోత్సవంలో పాత్రికేయులపై అవమానకరంగా ప్రవర్తించిన అధికారులపై విచారణజరిపి వారంరోజుల్లో చర్యలు తీసుకుంటానని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బిక్రంకేసరిఅరుఖ్ హామీఇచ్చారు. పాత్రికేయులు, మీడియాప్రతినిధులు సర్క్యూట్‌హౌస్‌లో మంత్రిని కలిసి తమకు జరిగిన అవమానం గురించి వివరించారు.

ఎస్పీ ఎలెవెన్ జట్టు విజయం

పర్లాకిమిడి:గజపతి స్టేడియంలో మంగళవారం కలెక్టర్ , ఎస్పీ ఎలెవెన్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో ఎస్పీ ఎలెవెన్ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్పీ ఎలెవెన్ జట్టు పదిఓవర్లలో 81 పరుగులు చేయగా, కలెక్టర్ ఎలెవన్ జట్టు కూడా 81 పరుగులు చేయడంతో డ్రా అయ్యింది. దీంతో నిర్వాహకులు సూపర్‌ఓవర్ నిర్వహించగా ఎస్పీ ఎలెవన్ జట్టు తొమ్మిదిపరుగులు చేయగా, కలెక్టర్ ఎలెవన్ జట్టుఏడు పరుగులు చేయడంతో ఎస్పీ ఎలెవన్ జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో ఏడీఎం యువరాజ్ పాండే, జిల్లాక్రీడాధికారి పాఢి, బీరంచిప్రదాన్ పాల్గొన్నారు.



ఎస్పీ,కలెక్టరేట్ ఎలెవెన్‌జట్లమధ్య మ్యాచ్ జరుగుతున్న దృశ్యం

పరిసరాల పరిశుభ్రత పాటించండి

పర్లాకిమిడి:పరిసరాల పరిశుభ్రత పాటించి, దోమలను పారద్రోలాలని గుమ్మాశాఖ ఆరోగ్యశాఖ డీఈ మంగళ్ బెహరా పిలుపునిచ్చారు. గుమ్మా సమితి మునిసింగిలో ఆరోగ్య ఉపకేంద్రం వద్ద ఆరోగ్య గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా మంగళ్ బెహరా మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు గుడ్లు పెట్టడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో డీపీవో మనోజ్‌కుమార్, ఏఎన్‌ఎం సరస్వతి పాల్గొన్నారు.



తేనేటి విందులో పాల్గొన్న కలెక్టర్, జేసీ, ఎంపీ దంపతులు

కలెక్టర్ తేనీటి విందు

● హాజరైన ఎంపీ దంపతులు

డేఅండ్‌నైట్‌జంక్షన్ : పంద్రాగస్టు పురస్కరించుకొని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి మంగళవారం సాయంత్రం కలెక్టర్ బంగ్లాలో తేనీటి విందు ఏర్పాటుచేశారు. విందులో ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రావ్య దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా గాయని యామినీకృష్ణ అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించగా ప్రముఖ నృత్యకారిణి స్వాతీసోమనాథ్ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జాయింట్‌కలెక్టర్ చక్రధరబాబు, జేసీ-2 రజనీకాంతరావు పాల్గొన్నారు.

గిట్టుబాటు లేక రైతు వలస బాట

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజయ్‌శర్మ

మందస: వ్యవసాయానికి గిట్టుబాటు లేక రైతులు వలసబాట పడుతున్నారని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అవధానుల అజయ్‌శర్మ ఆందోళన వ్యక్తంచేశారు. మందసలో వర్తమాన పరిస్థితులు-భారతదేశం అన్న అంశంపై స్పందన సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సదస్సులో మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకులు విద్య, వైద్యం, ఇసుక ధారాదత్తం చేసి అక్రమ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో కోదండరావు, ఎం.ఖగేశ్వరరావు, బి.చిన్నయ్య, గిన్ని తిరుపరెడ్డి, ప్రదీప్‌కుమార్ సాహూ, ఆర్.పరమేశ్వరరావు, ఎం.ధర్మ, ఎస్.కిషోర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అజయ్‌శర్మ.

జంటపట్టణాల్లో కుంభవృష్టి

ప్రధాన రోడ్లన్నీ జలమయం

పలాస: పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో మంగళవారం కుంభవృష్టిగా వర్షం కురిసింది. మధ్యాహ్నం 2.30నుంచి 4.30 గంటల వరకు ఎడతెరిపి లేకుండా కురడం తో పట్టణంలో ప్రధాన రోడ్లన్నీ జలమ యమ య్యాయి. కేటీరోడ్డు వరద నీటితో పూర్తిగా మునిగిపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు. కాశీబుగ్గలోని ఒడియా స్కూల్‌లో వర్షం నీరు అడుగుమేరకు చేరింది. కాశీబుగ్గ ఎల్‌సీ గేటు వద్ద రెండడుగుల మేర నీరు నిలిచిపోయింది. పూజారివీధిలో భారీ వర్షం చేరడంతో స్థానికులు భయందోళనకు గురయ్యారు. వర్షం నీరు ఇళ్లలోకి చేరకుండా బకెట్లతో ఎత్తిపోశారు. వెంకటేశ్వర థియేటర్ ప్రాంతంలో వరద నీరు సమీప ఇళ్లల్లోకి చేరింది.

తడిసిముద్దయిన రైల్వే ప్రయాణికులు

పలాస రైల్వేస్టేషన్‌లో ఫ్లాట్‌పారంపై పైకప్పు లేకపోవడంతో ప్రయాణికులు తడిసి ముద్దయ్యారు.వర్షంధాటికికొంతమంది తూలి కింద పడి పోయారు. వర్షం కురుస్తు న్న సమయంలో పూరి- పాండిచ్చేరి రైలు రా వడంతో ప్రయాణికులంతా తడిసిపోయారు. వారంరోజులుగా సాయంత్రం గంటపాటు భారీ వర్షం కురుస్తోంది.




కాశీబుగ్గ ఒడియా స్కూల్‌లో నిలిచిపోయిన వర్షం నీరు, పలాస రైల్వేస్టేషన్‌లో తడిసిపోతున్న ప్రయాణికులు

మద్యం అక్రమ నిల్వలు పట్టివేత

ఆమదాలవలస రూరల్: సరుబుజ్జిలి మండలంలోని రొట్టవలస-రావివలస మార్గమధ్యలో మద్యం అక్రమంగా నిల్వఉన్న జి.బంగారునాయుడు, ఆమదాలవలస మండలంలోని కొత్తవలస జంక్షన్ వద్ద టి.కళ్యాణిలను గుర్తించి మంగళవారం ఆమదాలవలస ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదుచేశారు. పట్టుబడిన నిందితులను కోర్టుకు తరలించనున్నట్లు ఎక్సైజ్ అధికారులు జీవీ రమేష్‌బాబు, జె.కూర్మారావు తెలిపారు.



ప్రతిభకు ప్రశంస

జిల్లా ఇన్‌చార్జి మంత్రి పితాని సత్యనారాయణ చేతుల నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న బి.రవికుమార్ , కె.కల్యాణ్‌చక్రవర్తి, బీవీ సుబ్బయ్యనాయుడు, బీవీవీఎస్ దొర, ఎం.ఉమామహేశ్వరరావు, సీహెచ్ ఝాన్సీబాయ్ ఎ.శ్రీనివాసరావు, పి.పల్లవి, ఐ.జనార్ధనరావు, ఎం.రత్నాబాయ్, ఎంవీ రమణ, జె.శ్రీనివాసరావు, ఎస్.మన్మధరావు, మంచు శ్రీనివాసరావు, బి.సాంబశివరావు, పి.ఫణికుమార్, బి.శ్రీనివాసరావు, బీవీఎన్‌పీ కుమార్, బి.చంద్రశేఖర్



పి.రమణ, కె.ప్రసాదరావు, కె.పాపారావు, పీఆర్ఎస్‌డీ ప్రసాద్, కె.కూర్మనాయకులు, కె.రాజేష్‌కుమార్, సీహెచ్ సన్నాలరావు, ఐ.శ్రీవిద్య, వీఎస్ఎస్ఎల్ ప్రసన్న, బి.బోగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు



జె.శ్రీనివాసరావు, ఆర్.సింహాచలందొర, ఎల్.శివప్రసాద్, డి.మల్లిఖార్జునరావు, కె.రమేష్‌బాబు, జి.మధుసూదనరావు, ఎ.సునీల్‌కుమార్, పి.శ్రీనివాసరావు, జి.నారాయణ, జి.రామ్మూర్తి, జి.సత్యవతి



కె.చంద్రరావు, డి.విజయభాస్కర్, పి.సునీల్, బి.రాధాకృష్ణన్‌రావు, ఎస్.వెంకటేశ్వరశాస్త్రి, ఎ.చక్రధరరావు, సీహెచ్ సుజాత, జె.నాగేంద్రుడు, జె.మీనాబాబు, పీవీ శాస్త్రీ, కేపీ సుదర్శన్



డాక్టర్ ఆర్.అంకయ్య, బి.మీనాక్షి, కె.వెంకటరమణ, వి.ఝాన్సీరాణి, పీఎస్ఎస్ గుప్తా, డి.అనీల్‌కుమార్, మంత్రి వెంకటస్వామి, ఎన్.పార్వతీశం, డాక్టర్ జగన్మోహనరావు, పి.సూరిబాబు ఆర్గనేజర్ సుందర్ సత్‌సంఘం



డి.వెంకటరావు, సీహెచ్ జగన్నాథరావు, కె.సత్యనారాయణ








ఉల్లాసంగా..ఉత్సాహంగా













పతాక స్థాయిలో..

- ● మురిసిన త్రివర్ణ పతాకం
- ● కన్నుల పండువగా స్వాతంత్ర్య దినోత్సవం
- ● మిన్నంటిన వేడుకలు ● అబ్బురపరిచిన శకటాలు
- ● ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలు మిన్నంటాయి. తొలుత జిల్లా ఇన్‌చార్జి మంత్రి పితాని సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎచ్చెర్ల పోలీస్ బెటాలియన్ ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనంలో మంత్రి, ఇతర ప్రముఖులు స్టేడియంలో తిరిగి వేడుకలను తిలకించారు. పంద్రాగస్టు సంబరాల్లో భాగంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఇక ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్, శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పలు పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అబ్బురపరిచారు.



రెండోస్థానంలో నిలిచిన సీతంపేట ఐటీడీఏ శకటం



వేదికపై ఇన్‌చార్జి మంత్రి పితాని, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్ ధనుంజయరెడ్డి, ఎస్పీ త్రివిక్రమవర్మ తదితరులు





కవాతు చేస్తున్న పోలీసులు



మూడో స్థానంలో నిలిచిన గృహనిర్మాణశాఖ, గ్రామీణ నీటిసరఫరా విభాగాల శకటాలు






స్వాతంత్ర్య సమరయోధులకు పాదాభివందనం చేస్తున్న మంత్రి పితాని, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు



పర్లాకిమిడిలో విద్యార్థులు ఇలా..

500 మీటర్ల జాతీయజెండా ప్రదర్శన

స్వాతంత్ర్యదినోత్సవాల్లో భాగంగా జేసీ చక్రధరబాబు, శ్రీకాకుళం ఆర్డీవో దయానిధి ప్రత్యేకంగా రూపొందించిన 500 మీటర్లు (1600 అడుగులు) పొడవు కలిగిన జాతీయజెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ జాతీయజెండా ప్రదర్శనను కలెక్టర్ ధనంజయరెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి వందలాదిమంది విద్యార్థులు ఈ జెండాతో శోభాయాత్ర నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన క్రీడాకారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, అధికారులు ఇందులో పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి అంబేద్కర్‌జంక్షన్ మీదుగా కోడిరామ్మూర్తి స్టేడియానికి అంతా చేరుకున్నారు. జిల్లాక్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్ ఈ ర్యాలీకి నేతృత్వం వహించారు.





(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళం కోడి రామ్మూర్తి క్రీడాప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంత్రి పితాని వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతితో కూడిన సుదీర్ఘ ప్రసంగాన్ని అందించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో అన్ని రంగాల్లో శరవేగంగా జరుగుతున్న జిల్లా అభివృద్ధి నివేదికను విపులీకరించారు. వేసవిని తలపించే మండుటెండను సైతం లెక్క చేయకుండా అధికారులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా భాగస్వాములయ్యారు.

ఆకట్టుకున్న శకటాలు: డీఆర్డీఏకు ఫస్ట్

వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ప్రధానంగా వైద్యఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన ఎంఆర్ వ్యాక్సిన్, ఎన్టీఆర్ వైద్యసేవ, ఉద్దానం కిడ్నీ సమస్యలపై తీసుకుంటున్న చర్యలు, డయాలసిస్ కేంద్రాలతో రూపొందించిన శకటం ఆలోచింపజేసింది. అయితే డీఆర్డీఏకు ప్రథమస్థానం, జిల్లా నీటియాజమాన్య సంస్థ, సీతంపేట ఐటీడీఏకు సంయుక్తంగా రెండో స్థానం, గృహనిర్మాణశాఖ, గ్రామీణ నీటిసరఫరావిభాగాల శకటాలకు మూడోస్థానం లభించింది. దీంతో డీఆర్డీఏ పీడీ డా. జీసీ కిషోర్‌కుమార్‌కు ప్రత్యేకంగా మంత్రి సత్కరించారు. ఈ ఏడాది పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించి ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన 22 మందికి, ఏపీఆర్‌జేసీలో సీట్లు దక్కించుకున్న 50 మంది విద్యార్థులను మంత్రి, ఇతర ప్రముఖులు సన్మానించారు.

అబ్బురపరిచిన విద్యార్థుల ప్రదర్శనలు

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా స్వచ్ఛభారత్ గీతం, ప్రదర్శన అబ్బురపరిచాయి. వద్య శంఖం ఊదరా అంటూ వంద మంది విద్యార్థులు చేసిన విన్యాసాలు సాహో అనిపించాయి. వినరా వినరా దేశం మనదేరా అంటూ న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థులు చేసిన నృత్యం దేశభక్తిని రగిల్చింది. పాకిస్తాన్ దురాక్రమణ, అవినీతి, ఉగ్రవాదం, డ్రగ్స్ మాఫియాపై ప్రదర్శించిన ప్లకార్డులు ఆకర్షించాయి. గుజరాతీపేట ఏవీఎన్ఎం పాఠశాల విద్యార్థులు భరతఖండం నాదేశం అంటూ నర్తించిన ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. భాష్యం పాఠశాల చిన్నారులు కూడా తమ సత్తా చాటారు. శాంతాకల్యాణ్ అనురాగనిలయం పిల్లలు చేసిన ప్రదర్శన జయహో అనిపించింది. చివరలో శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు చేసిన యోగా ప్రదర్శన ప్రశంసలందుకుంది.



ఎన్‌సీసీ, స్కౌట్ విద్యార్థుల మార్చ్

స్టాల్స్ సందర్శన... పథకాల అందజేత

కార్యక్రమం చివరలో వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి పితాని, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్ ధనుంజయరెడ్డి, జాయింట్ కలెక్టర్ చక్రధరబాబు, జడ్పీ ఛైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి సందర్శించారు. ఆయాశాఖల ప్రగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతురథం ట్రాక్టర్లు, చంద్రన్న బీమా లబ్ధిదారులకు ఆర్థికసాయం, ఎస్సీ కార్పొరేషన్‌ద్వారా యువతకు ఆటోలు, మెప్మాద్వారా కుట్టుమిషన్లు, డ్వాక్రా మహిళలకు లింకేజీ రుణాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ, ఏఎస్పీ షరీనాబేగం, వివిధ ప్రభుత్వశాఖల జిల్లా అధికారులు జీసీ కిషోర్‌కుమార్, ఆబోతుల ప్రభాకరరావు, ఎస్.త్రినాథరావు, హనుమంతు కూర్మారావు, డా. సనపల తిరుపతిరావు, కేవీ ఆదిత్యలక్ష్మి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలాగీతాంబ, జేసీ-2 రజనీకాంతరావు, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎడిషన్ ఇన్‌చార్జి పూడి రాజేశ్వరరావు

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఎడిషన్ ఇన్‌చార్జి పూడి రాజేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాటి త్యాగమూర్తుల ఫలితంగానే నేడు స్వేచ్ఛగా బతకగలుగుతున్నామన్నారు. సమాజాభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్ కె.ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ పి.అనంతకుమార్, ఏసీవో శివున్నాయుడు, ఎడిటోరియల్ అసిస్టెంట్ లక్ష్మణరావు, ఉప సంపాదకులు సంతోష్, గణేష్, టీవీ రమణ, శర్మ, రవికుమార్, గుహానంద్, బి.రామారావు, టెక్నికల్ ఇన్‌చార్జి వెంకటేష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.









ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఆసీనులైన స్వాతంత్ర్య సమరయోధులు

ప్రతిభకు ప్రశంసలు (కుడి నుంచి ఎడమకు)



జిల్లా ఇన్‌చార్జి మంత్రి పితాని నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఐటీడీఏ పీవో శివశంకర్, డీఆర్‌డీఏ పీడీ కిషోర్‌కుమార్, డ్వామా పీడీ కూర్మారావు, డీఎంహెచ్‌వో తిరుమలరావు, తోటపల్లి ప్రాజెక్టు ఎస్‌ఈ తిరుమలరావు



ఉద్యానవనశాఖ ఏడీ రహీమ్, ఈడీ బీసీ కార్పొరేషన్ రాజారావు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆదిత్యలక్ష్మి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి దవళ భాస్కరరావు, పాలకొండ ఆర్డీవో గున్నయ్య, శ్రీకాకుళం ఆర్డీవో దయానిధి



ఆర్వీఎం ఈఈ సుగుణాకరరావు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి జగన్నాథరావు, రాష్ట్ర పన్నులశాఖ సహాయ కమిషనర్ జి.రాణీమోహన్, కలెక్టర్ కార్యాలయానికి చెందిన అధికారులు శేఖర్, రామమూర్తి, ప్రసాదరావు



కలెక్టర్ కార్యాలయానికి చెందిన సిబ్బంది శ్రీకాంత్, బాలకృష్ణ, పైడి కృష్ణకాంత్, జె.జ్యోతిప్రసాద్, రామారావు, రెవెన్యూ డివిజన్‌కు చెందిన అధికారి రామ్మోహన్‌రావు



శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్ సిబ్బంది రమేష్‌బాబు, బాబ్జీరావు, రామారావు, రవికుమార్, గోవిందరాజులు , రాజేశ్వరి



శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్ సిబ్బంది నర్సింగరావు, గౌరునాయుడు, జిల్లా పౌర సరఫరా శాఖకు చెందిన అధికారులు, సోమేశ్వరరావు, శ్రీనివాసరావు , వెంకటరావు, మధుబాబు



పౌర సరఫరా అధికారులు బీవీవీఎన్ రాజు, గణపతి జడ్పీకి చెందిన సిబ్బంది రాంబాబు, రవీంద్రకుమార్, రాజేశ్వరరావు , మోహనరావు



జిల్లా పరిషత్ ఉద్యోగులు నరసింహమూర్తి , సత్యనారాయణ, రజనీకాంత్, సూర్యారావు, లక్ష్మీనారాయణ , శ్రీనివాసులు



జడ్పీకి చెందిన సిబ్బంది రమేష్, శివరాం , గజపతిరావు , జిల్లా ఖజానా శాఖ ఉద్యోగులు సత్యవతి, మోహనరావు, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన అధికారి పాపినాయుడు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: ---------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లిక్ కన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్పించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ


25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటలలోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?



కొమ్ము సుందర్‌రాజు

ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభలు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు పరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 54**
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 173**
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

కర్తలి(కంచిలి): స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా కర్తలి ప్రాథమిక పాఠశాలలో 27మంది విద్యార్థులకు ఎంపీటీసీ సభ్యుడు పి.దేవదాసురెడ్డి మంగళవారం ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యనారాయణ, హెచ్ఎం కృష్ణారావు, దాలయ్యరెడ్డి, వి.రమేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

● ఎమ్మెల్యే బెందాళం అశోక్ ● ఘనంగా పంద్రాగస్టు వేడుకలు ● ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు







సోంపేటలో జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే, సంస్కారభారతి విద్యార్థుల విన్యాసం, బారువలో 71 ఆకారంలో కూర్చొన్న విద్యార్థులు

సోంపేట: మహనీయుల త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్య వచ్చించిందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు, ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, సర్పంచ్ చిత్రాడ నాగరత్నం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ● సోంపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు సూరాడ చంద్రమోహన్, సర్పంచ్ చిత్రాడ నాగరత్నం, హెచ్ఎం జోగారావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సంజీవరావు, పి.రమేష్, వుయ్ ఫర్‌యు సంస్థ, స్నేహహస్తం, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ● సోంపేట, బారువ పోలీస్‌స్టేషన్‌లలో ఎస్ఐలు శ్రీనివాసరావు, భాస్కరరావులు జెండా ఎగురవేశారు. ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో సీహెచ్ మల్లేశ్వరరావు, ఈవో జ్యోతిరెడ్డి, సిబ్బంది పా ల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.రజనీకుమారి, సంస్కారభారతి పాఠశాలలో వై.దేవరాజు, నిమ్మన దాసు, శివగాయత్రికళాశాలలో గోరు గిరిధరరావు, బాబు మాస్టర్, రవీంద్ర భారతిలో నాగరాజు, కొర్లాంలో పూర్వవిద్యార్థులు పైడి పట్టాభి, జగదీష్, బారువ గాంధీపేట పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. వివేకానంద పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు.



సోంపేటలో లచ్చన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



ర్యాలీ చేస్తున్న యువమోర్చ నాయకులు

అలరించిన విద్యార్థుల విన్యాసాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేపట్టిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పీడీ తవిటయ్య ఆధ్వర్యంలో రంగుల రిబ్బన్లతో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం పీడీని ఉపాధ్యాయులు సన్మానించారు.

గౌతు లచ్చన్నకు నివాళి

సోంపేట పట్టణంలోని గౌతు లచ్చన్న విగ్రహానికి బీజేపీ యువమోర్చ నాయకులు క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శి బీన వంశీ, బరాటం పవన్‌సాయి, కర్రి ధర్మారావు, బి.సాయిచిరంజీవి, బత్తుల సోమేశ్వరరావు, తేరుకోటి విజయ్‌కుమార్, వూనా ప్రసాద్, కొంచాడ రవికుమార్ పాల్గొన్నారు.

కంచిలి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ ఎస్.దామోదరం, పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ నీలకంఠేశ్వరరావు, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బంగారు కురయ్య, కంచిలి, మఠంసరియాపల్లి పీహెచ్‌సీల్లో ఆయా చైర్మన్లు బి.కామేష్‌రెడ్డి, బి.చంద్రశేఖర్, పీఏసీఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు తమరాల శోభనబాబు జెండా ఆవిష్కరించారు. పెద్ద శ్రీరాంపురం, డోలగోవిందపురం, గోకర్ణపురం, తదితర పంచాయతీల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. డోలగోవిందపురం సాయిశ్రీవిద్యానికేతన్‌లో సర్పంచ్ ఊర్మిళపాత్రో, కంచిలి జెఎంజే పాఠశాలలో ఎంఈవో శివరాంప్రసాద్, మఠంసరియాపల్లి జడ్పీ పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు జామి జయమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో జన్మభూమి కమిటీ సభ్యులు జగదీష్ పట్నాయక్, బి.దేవదాస్‌రెడ్డు, సర్పంచ్ తిలోత్తమ నాయక్, ఎంపీటీసీ సభ్యుడు మురళీమోహన్ పట్నాయక్, స్థానికులు పాల్గొన్నారు.



దేశనాయకుల వేషధారణలో వివేకానంద పాఠశాల విద్యార్థులు



సోంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్



కంచిలి పోలీస్‌స్టేషన్‌లో...



మఠంసరియాపల్లి జడ్పీ పాఠశాలలో..

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఆర్.గోపాలరత్నం 9441852965
ఎంపీడీవో:
సీహెచ్ మల్లేశ్వరరావు 8121644667
పంచాయతీరాజ్ ఏఈ
సీహెచ్ సూర్యారావు 9441853963
ఈవోపీఆర్‌డీ
ఎన్.రాజేంద్రప్రసాద్ 8985922599
ఏవో వ్యవసాయశాఖ
పి.శ్రీదేవి 8886612655
సోంపేట సీహెచ్‌సీ సూపరిండెంటెంట్
లక్ష్మీనారాయణ 9652592590
పశు వైద్యాధికారి
కె.నాగశివకుమార్ 9640990506
హౌసింగ్ ఏఈ
కేవీ రమణరావు 7093930231
మండల విద్యాశాఖాధికారి
జోరాడు 8985008903
ఏఈఈ (ఆర్అండ్‌బీ)
ఈ.రవికాంత్ 9440459129
ఏఈ (విద్యుత్‌శాఖ)
కోటేశ్వరరావు 9440812436
ఏపీవో (ఎన్ఆర్‌జీఎస్)
నాగరాజు 8790008376
ఏఈ (నీటిపారుదలశాఖ)
జి.సంతోష్‌కుమార్ 9100120643
సీడీపీవో రంగలక్ష్మి 9441178864
ఏసీడీపీవో మాధవిలత 8019613696
ఉద్దానం, ఏఈ రమేష్‌బాబు 8886332106

(సోంపేట)

వైద్య సమాచారం

● కంచిలి పీహెచ్‌సీ పరిధిలోని ఎన్‌జీ కాలనీ, జలంత్రకోట, తుట్టసాయి గ్రామాల్లో బుధవారం చందన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. రోగులను పరీక్షించి మందులు అందజేస్తామని, ఈసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 16 న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 17న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 18న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కవిటి మండలంలోని రాజపురం, వింజగిరి, భైరిపురం, చండిపుట్టుగ, శిలగాం, కాజూరు, కరాపాడు, హైవేలో మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

‘పాతజ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి’

సోంపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మొదటి బ్యాచ్‌కు చెందిన గోడవెల్లి జగన్నాథరావు మంగళవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం తరువాత 1949లో పా ఠశాలలో ఈ చదువుకున్నానని, పాఠశాల అభివృద్ధికి తనకు తోచిన సహాయం చేసినట్టు తెలిపారు. ఎన్నో ఏళ్ల తరువాత పాఠశాలకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో గతంలో ఆయన వేసిన బోరు, కడియం నుంచి తెచ్చిన గడ్డిని పరిశీలించారు. పాఠశాల సిబ్బంది జోగారావు, గరుడాచలం శంకరరావు, జానకిరావు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు.



ఉపాధ్యాయులతో జగన్నాథరావు

సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ

ఇచ్ఛాపురం :మున్సిపాల్టీలోని ఏఎస్‌పేట (బోర్డర్)లో గ్రామ యువకులు ఏర్పాటు చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని రూరల్ ఎస్సై చిన్నమనాయుడు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ కోసం పోరాడిన నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు సూచించారు. విగ్రహదాతలు బొండాడ మహేష్, చిన్ని రవిని ఎస్ఐ అభినందించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి మరియన్న, సాలిన ఢిల్లీ, దాసరి రాజు, తులసీదాస్, సాయి, నవీన్, నితిన్, సురేష్, కళ్యాణ్, ఢిల్లేశ్, వినోద్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం
పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

ఆంధ్రజ్యోతి 13
ఇచ్ఛాపురం
బుధవారం 16 ఆగస్టు 2017
ఇచ్ఛాపురం ● సోంపేట ● కంచిలి ● కవిటి

విగ్రహాల ఆవిష్కరణ



ఇచ్ఛాపురం రూరల్ : బుడ్డెపుపేట ప్రాథమిక పాఠశాలలో సరస్వతీదేవి, గాంధీ, మదర్‌థెరిసా విగ్రహాలను ఎంఈవో కె.అప్పారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహాలదాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బలరాంరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పి.చంద్రశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ కె.వాసుదేవరావు, గ్రామపెద్దలు,యువకులు పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

● వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు ● విద్యార్థులకు బహుమతుల ప్రదానం


ఇచ్ఛాపురంలో మాజీ సైనికులను సన్మానిస్తున్న దృశ్యం



జాతీయజెండా ఎగరవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి, జడ్జి మణి

ఇచ్ఛాపురం: స్వాతంత్ర్య వేడుకలను పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. కోర్టులో జడ్జి ఎన్.మణి, మున్సిపల్ కార్యాలయం, బాలికోన్నత పాఠశాల, బెల్లుపడ, పురుషోత్తపురం, కస్తూర్బా, బాలుర ఉన్నత పాఠశాలల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి జాతీయజెండా ఎగురవేశారు. మాజీ సైనిక ఉద్యోగుల కార్యాలయంలో బీఎల్ నారాయణ, స్వర్ణభారతి విద్యాసంస్థల్లో చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, శాంతినికేతన్ పాఠశాలలో చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, సత్యసాయి పాఠశాలలో ఎస్.లక్ష్మీకృష్ణమూర్తి, వినాయక విద్యానికేతన్‌లో జి.కోకిల కృష్ణమూర్తి, ఆదిత్య కళాశాలలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, రమణ, నీలకంఠేశ్వర పాఠశాలలో వెంకటచిన్న, విద్యాభారతిలో రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.మదుసూదన్, టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లు, ఆటో స్టాండ్‌లో రూరల్ ఎస్సై చిన్నమనాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శాంతినికేతన్ పాఠశాలలో ఎంపీపీ దక్కత ఢిల్లీరావు గాంధీ, భరతమాత చిత్ర పటాలకు పూల మాలలు వేశారు. కార్యక్రమంలో కృష్ణమూర్తిరెడ్డి, రాజ్యలక్ష్మి, శృతి, కేసీపూరి, సురేఖ, తులసీదాస్‌రెడ్డి, లోహిదాస్‌రెడ్డి, కొండా శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికోద్యోగులకు సన్మానం

మాజీ సైనికోద్యోగులు గోపాలకృష్ణ, బి.పాపారావు, సీసీ ప్రసాద్, డీఎన్ బెహరా, బీఎల్ నారాయణను వైసీపీ సీనియర్ నేత డాక్టర్ కొంతాల గోవిందరెడ్డి సత్కరించారు.

ఇండియన్ ఫైట్ స్కూల్ ఆధ్వర్యంలో

ఇండియన్ ఫైట్ స్కూల్ (కుంగ్‌ఫూ) ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. యూటీఎఫ్ అధ్యక్షుడు బి.సూర్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఐపీఈటీఏ అధ్యక్షుడు బి.కృష్ణయ్య, చాణిక్య, రత్నం, జనార్దన్ రెడ్డి, కోచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● బెల్లుపడ చిన్న బజార్ మండపం వద్ద గ్రామయూత్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. రూరల్ ఎస్సై చిన్నమనాయుడు జెండా ఎగరవేశారు. పేదలకు దుస్తులు, బియ్యం అందజేశారు. ● ఎస్‌బీఐ వద్ద అసిస్టెంట్ మేనేజర్ ఎన్.హరగోవింద్, ఎల్ఐసీ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ నేతాజీ జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఇచ్ఛాపురంరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఢిల్లీరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. లొద్దపుట్టి, ధర్మపురం, ఈదుపురం, ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యుడు అంబటి లింగరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.


స్వర్ణభారతి విద్యార్థులకు బహుమతులు..


శాంతినికేతన్ విద్యార్థుల ప్రదర్శన


జెండా ఆవిష్కరణలో ఎంపీపీ ఢిల్లీరావు



కవిటి మండల పరిషత్ కార్యాలయంలో..., జగతి పాఠశాలలో ఆకట్టుకున్న దేశపటం

కవిటి: కవిటి ఒడియా హైస్కూల్, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బి.కిరణ్‌కుమారి, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ చిట్టిబాబు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శేఖర్, బస్టాండ్‌లో ఆటోయూనియన్ నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్, ఎంఈవో ధనుంజయ మజ్జి, పీఆర్‌జేఈ కె.కృష్ణారావు ఈవోపీఆర్డీ డి.సుదర్శనరావు, జయప్రకాష్ పాల్గొన్నారు. ● జగతి ప్రాథమిక, జడ్పీ పాఠశాలల్లో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్ జెండాను ఆవిష్కరించారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రూపొందించిన భారతదేశ చిత్రపటం విశేషంగా ఆకట్టుకుంది. హెచ్ఎం ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ●జగతి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ జి.దాశరథి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పి.వెంకటేశం, పి.నేతాజి, ఎస్.జయప్రకాష్,పి.జోగయ్య, డి.బాబురావు, ఎస్ఎంసీ చైర్మన్లు పి.జగదీష్, బి.కుశరాజు, జగదీశ్వర సంఘం అధ్యక్షుడు బి.గోపాలకృష్ణ, టి.హరి, పి.మల్లిఖార్జునరావు,తదితరులుపాల్గొన్నారు.

కవిటి రూరల్ : మండలంలోని ప్రగడపుట్టుగ, రాజపురం,జమీదారుపుట్టుగ, బెలగాం, శిలగాం, బల్లిపుట్టుగ కేజీబీవీ పాఠశాలల్లో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. బెలగాం పాఠశాల విద్యార్థులు 15 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. రాజపురం విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


బెలగాంలో విద్యార్థుల ర్యాలీ


జమీదారుపుట్టుగలో...

పంచాయితీ అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న సర్పంచ్ శేఖర్

కవిటి : కవిటి మేజర్ పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానని సర్పంచ్ పి.శేఖర్ అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. పంచాయతీలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతా మన్నారు. సిమెంట్ రోడ్లు, కాలువలు నిర్మిస్తామన్నారు. పారిశుధ్య పనులకు అధికప్రాధాన్యమిస్తున్నట్టు ఆయన చెప్పారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో మురికి నీరు నిల్వలేకుండా చూడాలన్నారు. అంటువ్యాధుల ప్రబలకుండా ఎప్పటికప్పు డు వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు హరికృష్ణ బిసాయి, నాయకులు జి.జయరాం, పి.మణి, తదితరులు పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

లక్కవరం (సోంపేట) : లక్కవరం గ్రామానికి చెందిన ఈ.వాసుదేవు(60) కడుపు నొప్పితాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. వాసుదేవు కొంతకాలంగా విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. గతంలో పలాసలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. కడుపునొప్పి మరింత తీవ్రం కావడంతో పంటకువేసే గుళికలు తీసుకున్నాడు. సోంపేట సామాజిక ఆసుపత్రిలో ప్రథమచికిత్స అందించి మెరుగైన చికిత్సకోసం శ్రీకాకుళం తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతిచెందాడు. హెచ్‌సీ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వేచ్ఛావతికి పూజలు

ఇచ్ఛాపురం: స్థానిక స్వేచ్ఛావతి ఆలయంలో మహిళలు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

పెద్దమెళియాపుట్టుగ(కవిటి రూరల్): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దమెళియాపుట్టుగ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఉపాధ్యాయులు మంగళవారం ప్రోత్సాహకాలు అందజేశారు. 2016-17 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచి విద్యార్థులకు ఈ ప్రోత్సహకాలను పంపిణీ చేశారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు సంతోష్‌కుమార్‌పాడిత్య రూ.5వేలు చొప్పున 11మంది విద్యార్థులకు రూ.55 వేలు అందించారు. గణిత ఉపాధ్యాయుడు టీసీ కృష్ణమూర్తి గణితంలో 10/10 సాధించిన టి. జ్యోతికి రూ.500, తెలుగులో 10/10 సాధించిన ఎం.గాయత్రికి ఉపాధ్యాయురాలు జె.జానకి రూ.వెయ్యి అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు పెద్దమెళియాపుట్టుగ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఒకొక్కరికి రూ.వెయ్యి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అనత్‌కుమార్ మహాపాత్రో, ఉపాధ్యాయులు పాపారావు, దామోదర్ బెహరా, సుప్రభాకుమార్ త్రిపాఠీ పాల్గొన్నారు.


నగదు ప్రోత్సహకాలు అందిస్తున్న ఉపాధ్యాయులు

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 5,7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

స్వచ్ఛమే..లక్ష్యం

పంద్రాగస్టు వేడుకల్లో

మంత్రి పితాని సత్యనారాయణ ప్రసంగం

(శ్రీకాకుళం-ఆంధ్రజ్యోతి)

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పితాని సత్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మంత్రి పితాని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కీలక ప్రసంగం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెండంకెల వృద్ధిని సాధించేందుకుగాను ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. జిల్లాలో వ్యవసాయరంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్టు ప్రకటించారు. రైతుకు విత్తన సమస్య అన్నదే లేకుండా 37,201 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేసినట్టు చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 24.88 కోట్లు ఖర్చుచేసినట్టు చెప్పారు. రైతు రథం పేరిట 360 పెద్ద ట్రాక్టర్లను రాయితీపై అందించనున్నట్టు చెప్పారు. 26 క్లస్టర్లలో 3360 హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరణలో పెట్టామన్నారు. ఖరీఫ్‌లో 2,26,684 మంది రైతులకు రూ. 1182.84 కోట్లను రుణాలుగా పంపిణీ చేసినట్టు వెల్లడించారు. జిల్లాలో పాల ఉత్పాదనకు పెంచేందుకు పాడి రైతులకు 75 శాతం రాయితీపై 6220 మెట్రిక్ టన్నుల పశువుల దాణాను సరఫరా చేసినట్టు తెలిపారు. పెరటికోళ్ల సంతతిని అభివృద్ధి చేసేందుకుగాను ఆత్మ ప్రాజెక్టు నుంచి రూ. 1.2 లక్షల విలువగల యూనిట్లను పంపిణీ చేశామన్నారు. వంశధార ప్రాజెక్టు పూర్తిచేసేందుకుగాను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన రూ. 421 కో ట్లు పరిహారం కింద నిధులు విడుదల చేసినట్టు చె ప్పారు. వంశధార, నాగావళి నదులపై వరద కాలువ లను నిర్మించేందుకు రూ. 1055.60 కోట్లు మంజూరైనట్టు ప్రకటించారు.12 ఎత్తిపోతల పథకాలకు రూ. 11.56 కోట్లు మంజూరయ్యాయన్నారు.

● అందరికీ ఉపాధి కల్పిస్తాం


జిల్లాలో 5,02,475 మంది కూలీలకు 1కోటి 74 లక్షల పనిదినాలను కల్పించినట్టు మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ జలసిరి పథకంలో భాగంగా రూ. 193.93 కోట్లతో 15,882 బోరుబావులను తవ్వించి వాటికి సోలార్‌తో విద్యుదీకరణ చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వనాలను పరిరక్షించేందుకుగాను 1కోటి 20లక్షల మొక్కలను నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు చెప్పారు. గిరిజన యువత ఉపాధికల్పనకు రూ. 12.15 కోట్లతో 599 యూనిట్లను మంజూరు చేసినట్టు తెలిపారు. 212 గిరిజన గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ. 85 కోట్లను మంజూరు చేసినట్టు చెప్పారు.బీసీ కార్పొరేషన్ ద్వారా 8117 మందికి రూ. 79.17 కోట్లతో స్వయం ఉపాధి పథకాలను అందించినట్టు తెలిపారు. జిల్లా ప్రత్యేక అభివృద్ధి నిధులతో 400 చిన్న ఫైబర్ తెప్పలను, వలలను మత్స్యకారులకు పంపిణీ చేసినట్టు మంత్రి వెల్లడించారు. దివ్యాంగులు 602 మందికి రూ. 1.61కోట్లతో ఉపకరణాలను పంపిణీ చేసినట్టు చెప్పారు. చేనేత కార్మికులకు ఏడాది పొడవునా పనికల్పించేందుకుగాను 19 క్లస్టర్ భవనాల నిర్మాణంతో పాటు నగరంలో చేనేత బజారును నిర్మించినట్టు తెలిపారు.

● సామాజిక సంక్షేమానికి పెద్దపీట

జిల్లాలో 2,89,000 మందికి సామాజిక పింఛన్లు అందిస్తున్నట్టు మంత్రి పితాని చెప్పారు. చంద్రన్న బీమా పథకంలో భాగంగా 12.59 లక్షల మందికి బీమా సదుపాయం కల్పించామన్నారు. బాలికావిద్యను ప్రోత్సహించేందుకుగాను జిల్లా వ్యాప్తంగా బాలికలకు 12,557 సైకిళ్లను పంపిణీ చేసినట్టు వెల్లడించారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా 20,232 మంది సేవలు పొందిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్దానం కిడ్నీ బాధితులకు వైద్యపరీక్షలు నిర్వహించేందుకు 15 సంచార వైద్య బృందాలను నియమించినట్టు చెప్పారు. డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ రోగులకు రూ.2500 చొప్పున ఫించన్ ఇచ్చేందుకు ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుందని చెప్పారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా 2018 అక్టోబర్ నాటికి 2,96,000 మరుగుదొడ్లను నిర్మించి ఓడీఎఫ్ లేకుండా కృషిచేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ సుజల పథకం కింద జిల్లాలో 22 ఆర్వో ప్లాంట్‌లను ఏర్పాటుచేసినట్టు తెలిపారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకాన్ని ఉపాధిహామీ పథకంతో అనుసంధానించి 36,350 ఇళ్లను, పీఎంఏవైలో 5974 ఇళ్లను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే హుద్‌హుద్ బాధితులకు 2,334 ఇళ్లను మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 6,89,204 గ్యాస్ కనెక్షన్లు అందించినట్టు తెలిపారు.విద్యార్థి సేవలో రెవెన్యూ శాఖలో భాగంగా 72,462 మందికి ధ్రువపత్రాలను జారీ చేసినట్టు తెలిపారు. కొవ్వాడ అణువిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి 453ఎకరాలను ఎన్‌పీసీఎల్‌కు అప్పగించామన్నారు.

● పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి

పారిశ్రామికరంగంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అందుకే రూ. 9,215 కోట్ల పెట్టుబడితో 16 పరిశ్రమలు జిల్లాలో నెలకొల్పుతున్నట్టు తెలిపారు. జిల్లాలో సౌరవిద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యుత్‌ను పొదుపుచేసేందుకుగాను 12 లక్షల ఎల్‌ఈడీ బల్బులను పంపిణీ చేసినట్టు చెప్పారు. పర్యటక రంగంలో జిల్లాకు భవిష్యత్ ఉందన్నారు. ఈ ఏడాది పర్యటక రంగానికిగాను జిల్లాలో రూ.3 కోట్లు మంజూరుచేశామన్నారు.



విశాఖ నగరంలో ఏసీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కింజరాపు ప్రభాకరరావుకు ఇండియన్ పోలీస్ మెడల్‌ను ప్రదానం చేశారు. అమరావతిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆయన మెడల్ అందుకున్నారు. ప్రభాకరరావు మంత్రి అచ్చెన్నాయుడుకు సోదరులు... **-టెక్కలి/ శ్రీకాకుళం సిటీ**

ఉల్లి వస్తోంది..

● శ్రీకాకుళం,ఆముదాలవలస రైతుబజార్లలో లభ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎగబాకింది. పోనీ ధర పెరిగినా ఏదోలా కొందామనుకుంటే పాడైపోయినవే దొరుకుతున్నాయి. సాధారణంగా జిల్లాకు మహరాష్ట్ర, నాసిక్ నుంచి భారీగా ఉల్లి నిల్వలు వచ్చేవి. అక్కడ వర్షాభావ పరిస్థితులతో ఉత్పత్తి అమాంతం పడిపోయింది. కర్నూలు మార్కెట్లో కూడా ఉల్లి లభ్యత అంతంతమాత్రమే. దీంతో ధరలు భగ్గుమంటున్నాయి. ఒకపక్క టమోటా, మరోపక్క ఉల్లి ధరలు అమాంతం పెరిగిపోయిన నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం రంగంలోకి దిగింది. స్వయంగా వీటి విక్రయాలు చేపట్టాలని అన్ని జిల్లాల మార్కెటింగ్ శాఖలను ఆదేశించింది. దీంతో జిల్లాలో శ్రీకాకుళం, ఆమదాలవలస రైతుబజార్లలో గురువారం నుంచి కర్నూలు ఉల్లిని విక్రయించాలని మార్కెటింగ్ శాఖ అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వం కర్నూలు ఉల్లి రైతులతో చ ర్చించింది. దీంతో కిలో రూ.21 చొప్పున ప్రభుత్వానికి సరఫరా చేయడానికి అంగీకారం కుదిరింది. రవాణా ఛార్జీలు రూ.2 కలిపి కిలో రూ.23 చొప్పున విక్రయించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కర్నూలు నుంచి ఇప్పటికే బయలుదేరిన ఉల్లి లారీ బుధవారం సాయంత్రానికి శ్రీకాకుళానికి చేరుకోనుంది. దీనిలో 20 టన్నుల ఉల్లిలో పది టన్నులు శ్రీకాకుళానికి, మరో పది టన్నులు విజయనగరం జిల్లాకు కేటాయిస్తున్నారు.అత్యధిక శాతం శ్రీకాకుళం, ఆమదాలవలస రైతుబజార్లకు పంపనున్నారు. ప్రత్యేక స్టాల్స్ రైతుబజార్‌లో ఏర్పాటుచేస్తే వినియోగదారుల నుంచి ఆందోళనలు తలెత్తే ప్రమాదం ఉన్నందున అన్ని స్టాళ్లకు సరుకును ఇవ్వనున్నారు. తద్వారా సులువుగా వినియోగదారులకు ఉల్లి అందుబాటులోకి రానుంది. మరో 15రోజుల్లో మహరాష్ట్ర, కర్నూలులో ఉల్లి ఉత్పత్తి పెరగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అప్పటివరకు ధరలు తగ్గే అవకాశం లేదు. ఉల్లి ధర తగ్గేవరకు రైతుబజార్లలో ఈ విక్రయాలు కొనసాగనున్నాయి.





పదో తరగతిలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించినందుకుగాను పొందూరు మండలం వావిలపల్లిపేట మోడల్ స్కూల్ రాష్ట్రస్థాయిలో ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం ఆమరావతిలో సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రిన్సిపాల్ మార్తా తిలకం అవార్డు అందుకున్నారు. సీఎం ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

-పొందూరు

వేరే 'దారి' లేక...అంబులెన్స్ రాక

డొలి కట్టి మూడున్నర కిలోమీటర్ల కాలినడకన...

ఆస్పత్రికి మహిళ తరలింపు

మార్గమధ్యలో ప్రసవం

సీతంపేట రూరల్/కొత్తూరు:108 వాహనం రావడానికి వీలులేని రహదారి...మరోపక్క వైద్యం అందని దుస్థితి..ఈ నేపథ్యంలో పురిటినొప్పులతో బాధపడుతున్న ఓ గిరిజన మహిళను కాపాడుకునేందుకు గ్రామస్థులు పడరాని పాట్లు పడ్డారు. డోలి కట్టి మూడున్నర కిలోమీటర్ల కాలినడక తీసుకెళ్లారు. అప్పటికే పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళ పండింటి బిడ్డను జన్మనిచ్చింది. కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయతీ అవలాసింగి గ్రామానికి చెందిన సవర రాధ అనే గర్భిణీ ఈ నెల 10వతేదీన ప్రసవిస్తుందని వైద్యులు నిర్ధారించారు. కానీ నాలుగు రోజులు ఆలస్యంగా మంగళవారం నొప్పులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ఆశ వర్కర్ జయ్యమ్మ వైద్య పరీక్షలు నిర్వహించి ప్రసవానికి ప్రయత్నించింది. అప్పటికే పరిస్థితి విషమించడంతో కుటుంబసభ్యులు 108 వాహనానికి ఫోన్‌చేశారు. రహదారి అధ్వానంగా ఉండడంతో వాహనం రాలేకపోయింది. ఈ పరిస్థితుల్లో గ్రామస్థులే డోలికట్టి మూడున్నర కిలోమీటర్ల కాలినడకన తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో రాధ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అప్పటికే అక్కడకు చేరుకున్న 108లో కుటుంబసభ్యులు తల్లీబిడ్డలిద్దర్ని సీతంపేట సామాజిక ఆస్పత్రికి తరలించారు.





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ



ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..

'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్ల సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.


సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు



తిరుపతిలో త్రివర్ణ శోభ





స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.



కాపుతెంబూరులో విగ్రహాల ఆవిష్కరణ

కాపుతెంబూరు(నందిగాం): నందిగాం మండలం కాపుతెంబూరు ఉన్నత పాఠశాలలో జాతీయ నాయకుల విగ్రహాలను మంగళవారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఎ.శ్రీరాములు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు స్వామీ వివేకానంద, సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాలను పాఠశాలకు బహుకరించారు. దీంతో వాటిని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు పి.ధనలక్ష్మి, సర్పంచ్ పి.మోహనరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దండాసి, పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెక్కలిలో అందుబాటులోకి ఫ్రీజర్ సేవలు



ఫ్రీజర్ తాళాలు అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: రెవెన్యూ డివిజన్ కేంద్రం టెక్కలిలో ఫ్రీజర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కళింగ కోమట్ల హెల్పింగ్ హేండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ సౌకర్యం కల్పించారు. దీన్ని వినియోగించుకోవాలని సంఘ అధ్యక్షుడు లాడి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వైశ్య చౌల్ట్రీ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం సత్య సాయి సేవా సమితి ప్రతినిధులు బోయిన నర్సింహమూర్తి, చంటికి ఫ్రీజర్ తాళాలను అందజేశారు. ఫ్రీజర్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఫ్రీజర్‌ను తీసుకువెళ్లేందుకు ప్రత్యేక వాహనాన్ని తయారు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ల ఆనందరావు, జామి రమణయ్య, వైశ్యరాజు గోవిందు, తంగుడు విష్ణు, ఆకుల ప్రకాశరావు, తంగుడు శంకరరావు, కృష్ణ, బెలుసొంటి నగేష్, బోయిన నర్సింహమూర్తి, డోకి రాజేష్, బోయిన మణికంఠ, మోనింగి గోవిందరావు, పట్నాన చిన్న, సకలాభక్తుల శ్రీనివాస్, డి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్‌బౌల్స్ వితరణ

కోటబొమ్మాళి: స్థానిక ప్రకాష్‌నగర్ కాలనీలోని ఆదర్శ బీసీ పాఠశాలకు కొత్తపేట ఎంపీటీసీ సభ్యుడు బెలమాన ఆదినారాయణ వాటర్‌బౌల్స్‌ను వితరణగా ఇచ్చారు. వీటిని పతాక ఆవిష్కరణ సందర్భంగా కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చిట్టిబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఏఎంసీ చైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, ఎంఈవో ఎం.రేణుక, తహసీల్దార్ వి.శివబ్రహ్మానంద్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సబ్ బ్రాంచ్ ఏర్పాటు

నందిగాం: మండలంలో రెడ్‌క్రాస్ సబ్ బ్రాంచ్‌ను మంగళవారం ఏర్పాటుచేశారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజర్ ఆధ్వర్యంలో బ్రాంచ్ ప్రారంభమైంది. ఈ బ్రాంచ్‌కు చైర్మన్‌గా తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరరావు, కన్వీనర్‌గా బొడ్డ కృష్ణారావు వ్యవహరించనున్నారు. మరో ఇద్దరు కో-ఆర్డినేటర్లతో సబ్‌బ్రాంచ్ పనిచేస్తుంది. ఈ సబ్‌బ్రాంచ్ ద్వారా రానున్న కాలంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

బోరుభద్ర(సంతబొమ్మాళి): మండలంలోని బోరుభద్ర ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో పదికి పది గ్రేడ్‌పాయింట్లు సాధించిన విద్యార్థులకు మంగళవారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాడాన లక్ష్మీనారాయణ కుమారులు బాడాన సంతోష్‌కుమార్, బాడాన వెంకటసుధీర్, కుమార్తె అనూష రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పదో తరగతి పరీక్షల్లో పదికి పది గ్రేడ్‌పాయింట్లు సాధించిన వజ్జ వినోద్‌కుమార్, సనపల రేణుక తల్లిదండ్రులకు రూ.10 వేల చొప్పున స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సర్పంచ్ వజ్జ రాములు, ఎంపీటీసీ సభ్యుడు వల్లభ వసంతరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



పదో తరగతిలో 10/10 గ్రేడ్‌పాయింట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నగదును అందిస్తున్న దృశ్యం

బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

టెక్కలి: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం టెక్కలిలో తిరంగా యాత్ర నిర్వహించారు. భారత మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ జాతీయ జెండాను చేతపట్టి ద్విచక్రవాహనాలపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వర కాలనీ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, జడ్పీ రోడ్డు, పాతబస్టాండ్ తదితర ప్రాంతాల్లో ర్యాలీ సాగింది. ప్రధాని మోదీ, అమిత్‌షా నాయకత్వానికి తిరుగులేదని, బీజేపీ దేశంలో ఓ బలీయమైన శక్తిగా ఎదుగుతుందని ఆ పార్టీ నాయకుడు హనుమంతు ఉదయభాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ పట్నాయక్, కోటబొమ్మాళి, టెక్కలి మండల శాఖల అధ్యక్షులు బొంతల అప్పయ్య, నడుపూరు లక్ష్మీనారాయణతో పాటు కాకర్ల మనిబాబు, మీనాబాబు, జీరు రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తిరంగా యాత్ర నిర్వహిస్తున్న బీజేపీ కార్యకర్తలు

‘మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ’

తురకలకోట(నందిగాం): దేవుపురం పంచాయతీ పరిధి తురకలకోట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో టెక్కలి నియోజకవర్గ జనసేన నాయకుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. నియోజకవర్గ సేవాదళ్ నాయకుడు కూరాకుల యాదవ్ ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను సంరక్షించి తద్వారా కాలుష్య నివారణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి మొక్కలను దత్తత తీసుకొని వాటిని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా తయారుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని యు.ఇందిరమ్మ, జనసేన సేవాదళ్ ప్రతినిధులు రాజు, రామకృష్ణ, జయరాం, పోలినాయుడు, సింధు, రాంబాబు, గోపాల్, సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

‘ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండాలి’

టెక్కలిటౌన్: పట్టణంలోని ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని సర్పంచ్ కృష్ణవేణి బెహరా అన్నారు. మంగళవారం ఆమె పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. ఆవులు, పందులు రోడ్డుపై ఎవరు విడిచి పెట్టరాదన్నారు. ఆవులను రోడ్డుపై విడిచిపెడితే వాటిని మెళియాపుట్టి మండలం పెద్దపద్మాపురంతో పాటు బారువలోని గోశాలలకు తరలిస్తామని, పందులను కాల్చి చంపుతామని చెప్పారు. ప్రతిరోజూ మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. బయటకు వదిలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు కూన పార్వతి, బొమ్మాళి వాహిని, గండి హిమకుమారి, మామిడి ప్రసన్నకుమారి, మామిడి ఊర్మిళ, రెయ్యి ప్రీతీష్, దల్లి ప్రసాద్, దవళ కుసుడు, పూర్ణచంద్రరావు, గూన సింహాచలం, కాళీ బెహరా, కార్యదర్శి వాణీకుమారి బెహరా తదితరులు పాల్గొన్నారు.

‘గిరిజన సంక్షేమమే ధ్యేయం’

సీతంపేట: ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్నామని ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్.శివశంకర్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఐటీడీఏను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాటుపడుతున్నామన్నారు. గిరిజనులకు ఆర్థిక చేయూతనందించే దిశగా అనేక ఆర్థిక రుణాలను అందిస్తున్నామన్నారు. గిరిజనులు ఆరోగ్యంగా ఉండేందుకు, పౌష్టికాహారలోప నివారణకు అనేక చర్యలను తీసుకుంటున్నట్లు వివరించారు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులకు వైద్య సహాయం అందించే దిశగా ఆసరా, గిరి ఆరోగ్య హస్తం వంటి కార్యక్రమాలను రూపొందించి అమలుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో ‘నెలనెలా వెన్నెల’ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విజ్ఞాన, విహార యాత్రలతో పాటు మానసిక వికాసం కలిగించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ స్వాంతంత్ర్య ఫలాలు అందరికీ దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో విశేష సేవలందించిన ఏటీడబ్ల్యూవో ఎం.మల్లికార్జునరావుతోపాటు 47 మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. వివిధ పోటీల విజేతలకు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఐటీడీఏ కార్యాలయం వద్ద అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



పతాకావిష్కరణ చేస్తున్న పీవో శివశంకర్

వ్యాన్ ఢీకొని వ్యక్తికి గాయాలు

గట్లపాడు(కోటబొమ్మాళి): మండలంలోని జాతీయరహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గట్లపాడు గ్రామానికి చెందిన వెలమల శ్రీనివాసరావు గాయపడ్డాడు. శ్రీనివాసరావు తెల్లవారుజామున జడూరు వరకు మార్నింగ్ వాక్‌కు వెళ్లి తిరిగి వస్తూ గట్లపాడు సమీపంలో రోడ్డుపక్కను నిల్చొని తలకుపట్టిన చెమటను తుడుచుకుంటుండగా నరసన్నపేట నుంచి వస్తున్న వ్యాన్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో గాయపడ్డ శ్రీనివాసరావును చికిత్స నిమిత్తం 108 వాహనంలో నరసన్నపేట ఒక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ మెట్ట చంద్రరావు తెలిపారు.

గుర్తింపు కార్డులు పోయాయని ఫిర్యాదు

కోటబొమ్మాళి: మండలంలోని హరిశ్చంద్రపురం పంచాయతీ పరిధి చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన కోట వేణుగోపాలరావు తనకు సంబంధించిన పలు గుర్తింపు కార్డులు గల్లంతయ్యాయని మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాయిఘడలో సీఆర్‌పీఎఫ్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వేణుగోపాలరావు ఇటీవలే గ్రామానికి సెలవుపై వచ్చారు. కొన్ని జిరాక్స్‌లు అవసరం అవడంతో కోటబొమ్మాళి వస్తుండగా తన పర్సుతో పాటు ఉద్యోగ గుర్తింపుకార్డు, రెండు ఏటీఎం కార్డులు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ జారిపడి పోయాయని చెప్పారు. ఎంత వెతికినా దొరక్కపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వేణుగోపాలరావు తెలిపారు. ఎవరికైనా ఈ కార్డులు దొరికితే 9182067338 నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

సాయి రథానికి స్వాగతం



సాయినాథుడి రథాన్ని ఊరేగిస్తున్న భక్తులు

టెక్కలిటౌన్: ఒడిశా నుంచి పుట్టపర్తి వెళ్తున్న సాయినాథుని రథానికి టెక్కలి పట్టణ సాయిభక్తులు మెళియాపుట్టి జంక్షన్ వద్ద స్వాగతం పలికి నగర సంకీర్తనతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ఊరేగించారు. ఈ సందర్భంగా సత్యసాయి సమితి అధ్యక్షుడు బోయిన నర్సింహమూర్తి మాట్లాడుతూ వాహనం ఒడిశాలో తయారై పుట్టపర్తి వెళ్తోందని, ఈ వాహనం సాయిబాబా ఊరేగింపుతో పాటు ప్రచారానికి వాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ మూర్తి, అన్నపూర్ణమ్మ, చంటి తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: నేనే రాజు నేనే మంత్రి
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: లై
అనుపమ	: నేనే రాజు నేనే మంత్రి

ఎక్సైజ్‌శాఖ తనిఖీలు

వీరఘట్టం: స్థానిక బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఎక్సైజ్ శాఖ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎక్కడైనా.. మద్యం అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



షాపును తనిఖీ చేస్తున్న ఎక్సైజ్‌శాఖ సిబ్బంది


ఈ ట్రాలీ ఆటో ఎవరిదో?



అరసాడ వద్ద ఉన్న ట్రాలీ ఆటో

వంగర: అరసాడ సమీపంలో చాకలి చెరువు గట్టు బాగేంపేట ప్రధాన రహదారిలో గుర్తుతెలియని ట్రాలీ ఆటో రెండు నెలలుగా ఉంది.. మంగళవారం పలువురికి అనుమానం వచ్చి ఈ ఆటో తెరిచారు. అయితే ఇంజిన్, ఇతర సామగ్రి తొలగించి ఆటో బాడీ మాత్రమే ఉండడాన్ని గమనించారు. వెనుక భాగంలో దట్టంగా దుస్తులు వేసి పరుపుగా వేసి ఉంది. అయితే ఆటోపై ఉన్న నెంబరు ఆధారంగా ఏపీ 35 వీ 9244 నెంబరు ఆధారంగా విజయనగరం జిల్లాకు చెందిన రిజిస్ట్రేషన్‌గా గుర్తించారు. పోలీసుల దృష్టికి తీసుకువెళ్లగా విషయం తెలియదని పరిశీలిస్తామని పోలీసులు తెలిపారు.

కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ హామీపై హర్షం



లోకేష్‌ను కలిసిన కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ సభ్యులు

రాజాంఅర్బన్: రాష్ట్రంలో కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీసు క్రమబద్ధీకరణ చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ హామీ ఇవ్వడంపై అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్ ఫౌండర్, చైర్మన్ దూబ లక్ష్మంనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జీజే కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ఐదు రోజుల కిందట రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను తెలుగునాడు ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల అసోసియేషన్ సభ్యులు కలిసినప్పుడు ఈ హామీ ఇచ్చారన్నారు. సమావేశంలో సభ్యులు అలుగోలు సురేష్, బి.వంశీ, శ్యామలాదేవి, శ్రీనివాసరావు, వీరన్నాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేయండి



బస్సుయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకొండ రూరల్: ఇచ్ఛాపురంలో ఈనెల 16న ప్రారంభం కానున్న అగ్రిగోల్డ్ బాధితుల బస్సు యాత్ర విజయవంతం చేయాలని సంఘం నాయకులు బుడితి అప్పలనాయుడు, కరణం రామకృష్ణ, వై.రమేష్, బంగారు, బి.మహేష్ కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బస్సు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు. అగ్రిగోల్డ్ దొంగలను అరెస్టు చేసి వారి వ్యక్తిగత, బినామీ ఆస్తులను అటాచ్ చేయాలని డిమాడ్ చేశారు. కార్యక్రమంలో పలువురు అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు అందజేత

పాలకొండ రూరల్: పట్టణ పరిధిలో 17వ వార్డుకు చెందిన గులివిందల త్రివేణికి రూ.5 వేలు చంద్రన్న బీమా చెక్కును మంగళవారం కౌన్సిలర్ గుమ్మడి సింహాద్రి అందజేశారు. త్రివేణి భర్త గులివిందల భీమ మృతి చెందడంతో చెక్కు అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్స్ జ్యోతి, గులివిందల హరి తదతరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

వీరఘట్టం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మంగళవారం చిట్టపుడివలసలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రంభ శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'గురుదేవా' సాయం



సంతకవిటి: బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం





రేగిడి: విద్యార్థినులకు బూట్లు, నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న హెచ్‌ఎం, నాయకులు

సురవరం(సంతకవిటి): స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని సురవరం ప్రాథమికోన్నత పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు విజయనగరం జిల్లా భీమిసింగికి చెందిన గురుదేవ సేవా సంస్థకు చెందిన శ్రీను సిద్ధాంతి బ్యాగు, జీకే బుక్, నోట్ పుస్తకాలు, పలకలు, కాపీరైట్ బుక్‌లు అందజేశారు. అదే గ్రామానికి చెందిన 'మన గ్రామం... మన చేయూత' అనే స్వ చ్ఛంద సంస్థ నిర్వాహకులు రూ.70 విలువ చేసే భోజనం ప్లేట్లను అందజేశారు. అనిల్ అనే యువకుడు నోట్‌పుస్తకాలను అందించారు. సర్పంచ్ గంటా అనూరాధ పాఠశాల విద్యార్థులకు మిఠాయిలనుఅందించారు. ప్రజలు, యువకులు సాయంతో రూ.25 వేలను అందజేసినట్లు హెచ్‌ఎం వెంకటప్పలనాయుడు తెలిపారు.

బూట్లు పంపిణీ..

రేగిడి: వావిలవలస ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బూట్లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం బి.అప్పలనాయుడు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సహకరించడం అభినందనీయమన్నారు. సంస్థ ద్వారా నియోజవవర్గంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు బూట్లు పంపిణీచేపడుతున్నట్లు జీఎంఆర్ వీఎఫ్ ప్రతినిధి జనార్దనరావు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింత శ్రీధర్, కిశోర్, వెంకటరావు, భారతి, జీఎంఆర్‌వీఎఫ్ వలంటీర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకం

రేగిడి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి ప్రతిభ సాధించిన నలుగురు విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం వైస్ ఎంపీపీ కిమిడి రామకృష్ణంనాయుడు, హెచ్ ఎం ఎం.రామినాయుడు నగదు పురస్కారాన్ని అందించారు. మంగి రేణుక, రాగోటి శ్రావణిచ వాన పావని, జల్లు శ్రీకన్యలకు నగదు ప్రోత్సాహాకాన్ని అందజేశారు. ప్ర భుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివి ప్రతిభ సాధించిన విద్యార్థులకు అనేక ప్రోత్సాహకాలు అందించనున్నట్లు సత్యసాయి భజన మండలి కన్వీనర్ మామిడి శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మీరాంబాబు, కందుల ఆదినారాయణ, ఎర్రాపాత్రుని భాస్కరరావు, ఎర్రాపాత్రుని హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

సంకిలి ఉన్నత పాఠశాలలో పదికి పది పాయింట్లుసాధించిన చిన్నాల శ్రావణికి సర్పంచ్ రాయపురెడ్డి కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యుడు మజ్జి సంధ్యాశ్రీనివాసరావు, హెచ్‌ఎం సీహెచ్‌వీ లక్ష్మీనారాయణ నగదు ప్రోత్సాహకంతో పాటు జ్ఞాపికను బహూకరించారు.


పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయండి



మాట్లాడుతున్న రామకృష్ణంనాయుడు

రేగిడి: గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వైస్ ఎంపీపీ కిమిడి రామకృష్ణంనాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు మంతిన ఉషారాణి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చాంబర్‌లో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్‌లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గ్రామస్థాయిలో అర్హులను గుర్తించి వారికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి నెలవారీ సమావేశాల్లో చర్చించి పరిష్కరించేందకు కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో పార్టీ నాయకులు కర్నేన మహేశ్వరరావు, టంకాల గోవిందరావు, పాలూరి రామినాయుడు, బెవర వెంకటలక్ష్మీరాంబాబు, కొమ్ము శ్రీరాములు, పల్లా వెంకటరావు, తెంటు కృష్ణ, నారు జనార్ధనరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షం





భామిని, వీరఘట్టంలో కురుస్తున్న వర్షం

భామిని: భామినిలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఇటీవల తరచూ వర్షం కురుస్తుండడంతో పత్తి పంట పెరగకగొప్పులు, మందు లు వేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు పేర్కొంటున్నారు. అయితే ఈ వర్షం వరికి మాత్రం మంచి ప్రయోజనం ఉంటుందని రైతులు చెబుతున్నారు.

వీరఘట్టం: మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లు పూర్తిగా జలమయమయ్యాయి. కొన్ని రోజులుగా వర్షాలు లేక నారుమ డులు ఎండిపోతున్న సమయంలో కురిసిన వర్షం ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటివి మరో ఒకటి, రెండు వర్షాలు కురిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఎగరని జెండా



తాళం వేసి ఉన్న ట్రెజరీ కార్యాలయం

పాలకొండ టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించేందుకు దేశమంతా ముందస్తుగానే సిద్ధమైంది. అయితే మంగళవారం పాలకొండలో సబ్‌ట్రెజరీ, పశువైద్య శాఖ తదితర కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగుర లేదు. ఇటీవల వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో ఉద్యోగులు కుటుంబ సభ్యులతో స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లారు. స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించాలని కిందిస్థాయి సిబ్బందికి సూచించినట్టు సమాచారం. మరికొంతమంది అధికారుల నిర్వాహకంతో ఆగస్టు 15 వేడుకలు నిర్వహించలేదు. దీంతో మండల వాసులు పెదవి విరుస్తున్నారు.



పశుసంవర్ధకశాఖ కార్యాలయం

నగరానికి చేరుకున్న సాయినాథ రథయాత్ర

పాతశ్రీకాకుళం: పూరి జగన్నాథ ఆలయం నుంచి 30 మంది సత్యసాయి సభ్యులు సాయినాథ రథయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళంలో బలగ, న్యూకాలనీ, సత్యసాయిమందిరం, పెద్దమందిరం, ముత్యాలమ్మకోవెల మీదుగా రథాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.లక్ష్మణరావు, ఎల్.లక్ష్మణరావు, ఏజె నాయుడు, ఏవీ రామకృష్ణ, షణ్ముఖరావుపాల్గొన్నారు.


రథంపై కొలువుదీరిన సత్యసాయి

జయహో..భారత్


వినూత్న ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు



(శ్రీకాకుళం కల్చరల్)

నగరంలోని బాపూజీ కళామందిర్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో... జిల్లావిద్యాశాఖ వారి సౌజన్యంతో నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు జాతీయ సమైక్యతను చాటిచెప్పాయి. నగరానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతులను అలరించాయి. ముందుగా టీపీఎంహెచ్ స్కూల్ విద్యార్థులు గణపతి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులు హింద్ దేశ్‌కే నివాసి, సాయివిద్యామందిర్ చిన్నారులు వైజే రాజు నృత్యం, టీపీఎంహెచ్ స్కూల్ విద్యార్థులు గంగా, యమునా అంటూ చేసిన నృత్యాలు, విధాత్రి విద్యాలయం, బెహరా మనోవికాసకేంద్రం, విశాఖ పబ్లిక్‌స్కూల్, శ్రీచైతన్యస్కూల్, శ్రీవాణి పబ్లిక్‌స్కూల్, న్యూసెంట్రల్ స్కూల్, రెడ్‌క్రాస్ శాంతాఅనురాగనిలయం చిన్నారులు ప్రదర్శించిన తల్లీభారతి వందనం, మేమే ఇండియన్స్, వందేమాతరం, అమరావతి, భారతజాతి, జయహో, వందేమాతరం మొదలైన దేశభక్తి గీతాలకు చేసిన నృత్యాలు జయహో అనిపించాయి. ఈ సందర్భంగా నృత్యాలు చేసిన చిన్నారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కిశోర్‌కుమార్, డీఈవో డాక్టర్ ఆబోతుల ప్రభాకరరావు, జెడ్పీ సీఈవో నగేష్, డిప్యూటీ డీఈవో సుబ్బారావు, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, విశ్రాంత సెట్‌శ్రీ సీఈవో సురింగి మోహనరావు, డీపీఆర్వో ఎల్.రమేష్ పాల్గొన్నారు.


ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారులు


భరతమాతకు వందనం అర్పిస్తూ ప్రత్యేక గీతం

నగరంలో... పంద్రాగస్టు వేడుకలు


జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

(శ్రీకాకుళం సిటీ)

నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల(ఆర్ట్స్)లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ డా.ఎం.బాబూరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో అమరులైన వారి ఆశయసాధనకు కృషిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భిన్నత్వంలో ఏకత్వంతో దేశంలో అణువణువునా ఉంటూ గత 70 సంవత్సరాలుగా భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. అయినప్పటికీ కూడా దేశం అనేక సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. ముఖ్యంగా సీమాంతర ఉగ్రవాదం, అవినీతి మత్తున్మాదం, కులతత్వం, పేదరికం వంటి సమస్యలతో సతమతమవుతోందన్నారు. వీటిని అధిగమించాలంటే దేశంలో ఉన్న ప్రతి పౌరుడు తన వంతు కర్తవ్యం నిర్వహిస్తూ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం ఎన్‌సీసీ ఏఎన్‌వో లెఫ్టినెంట్ డా.వై.పోలినాయుడు ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు నిర్వహించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో...

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు మంగళవారం నిర్వహించారు. పార్టీ రాష్ట్రకార్య నిర్వాహక సభ్యుడు ధర్మాన కృష్ణదాస్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు గడిచినా ప్రజల జీవన ప్రమాణాల్లో ఇంకా మెరుగుకావాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు ఎంవీ పద్మావతి, అంధవరపు సూరిబాబు, ఎన్ని ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.


పతాకావిష్కరణ చేస్తున్న కృష్ణదాస్


వివిధ వేషధారణల్లో చిన్నారులు

చిన్నారుల స్వాతంత్ర్య వేడుకలు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని 36వ డివిజన్ మంగువారితోట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల సమక్షంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ చిన్నారులు దేశనాయకుల వేషధారణలో అలరించారు. బుల్లిజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ వార్డ్ ఇన్‌చార్జ్ రోణంకి త్రిలోచన, అంగన్‌వాడీ కార్యకర్తలు ముత్యాలు లక్ష్మి, దేవి, కంజారన్ బేగం, టీడీపీ నగర యువజన ప్రధాన కార్యదర్శి రోణంకి కల్యాణ్, ఆయాలు పాల్గొన్నారు.

యువజనుల దేశభక్తి

పాతశ్రీకాకుళం: కృష్ణాష్టమి, స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా నగరంలోని కృష్ణాపార్క్ వద్ద కృష్ణాపార్క్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో చల్లకంబాలను(ఉట్టికొట్టే సంబరం) నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టె రాటలపై జాతీయ జెండాలను అందంగా అలంకరించారు. కార్యక్రమంలో సుంకరి కృష్ణ, బైరి మాధవ్, ఆర్గనైజర్లు ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాను అలంకరించిన దృశ్యం

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు

తూలూరు (గార): బదిలీపై వెళ్లిన తూలుగు, చిన్నతూలుగు, ఉప్పరిపేట, సేకుళ్లపేట పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఎం.లక్ష్మి, ఎ.పద్మావతి, పి.ఆనందరావు, ఎస్.కాశీ, అరుణకుమారి, మంజులను మంగళవారం తూలుగులో పంచాయతీ పెద్దలు సత్కరించి వీడ్కోలు పలికారు. సర్పంచ్ కొయ్యాన జగదీష్, ఎంపీటీసీ సభ్యులు సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు ఆర్వీ రమణమూర్తి, ఇతర ఉపాధ్యాయులు, విద్యాకమి టీ చైర్మన్లు పాల్గొన్నారు.


సన్మానగ్రహీతలు వీరే..

పోలాకి వంతెన వద్ద షట్టర్ల ఏర్పాటు

పోలాకి: పోలాకి వైద్యశాల వద్ద నిర్మించిన వంశధార వంతెనకు షట్టర్లు ఏర్పాటు చేయకపోవడంపై ఆంధ్రజ్యోతిలో సోమవారం ప్రచురితమైన కథనానికి వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు మిరియపల్లి వెంకట అప్పలనాయుడు స్పందించారు. కూలీలను ఏర్పాటుచేసి మంగళవారం షట్టర్లను ఏర్పా టు చేశారు. వంశధార ఇంజనీర్ తిలక్, సం బంధిత నీటి సంఘం సభ్యులు, స్థానిక యు వజన నాయకుల చొరవతో షట్టర్లు ఏర్పాటు చేశారు. దీంతో రైతులు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మొరాయించిన జెండా



కోటబొమ్మాళి: స్థానిక సామాజిక ఆసుపత్రి వద్ద మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పతాకావిష్కరణకు ఏర్పాటుచేసిన జెండా ముడి మెలిపడడంతో ఆవిష్కరణ సమయంలో మొరాయించింది. దీంతో ఆసుపత్రి సిబ్బంది ఓ ద్విచక్రవాహనాన్ని తీసుకువచ్చి దానిపై నిలబడి జెండాను సరిచేశారు. ఆ తర్వాత కార్యక్రమం యథావిధిగా నిర్వహించారు.

మొరాయించిన పతాకాన్ని సరిచేస్తున్న సిబ్బంది

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మండల కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రామకృష్ణ

కోటబొమ్మాళి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తర్ర రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏఎంసీ చైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వి.శివబ్రహ్మానంద్, మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద మెజిస్ట్రేట్ షేక్ మీరా ఖాసిం సాహెబ్, పోలీస్‌స్టేషన్ వద్ద ఏఎస్ఐ మెట్ట చంద్రరావు, వెలుగు కార్యాలయం వద్ద ఎంఎంఎస్ అధ్యక్షురాలు మెండ సుశీల, బీసీ హాస్టల్, జడ్పీ ఉన్నత పాఠశల వద్ద ఎంపీడీవో ఎం.రేణుక, ఆసుపత్రి వద్ద ఉపసర్పంచ్ సకలాభక్తుల సునీత, ఎస్సీ హాస్టల్ వద్ద వార్డెన్ దివ్వల వెంకటప్రసాద్, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద ఎంపీటీసీ సభ్యులు పతాకావిష్కరణ చేశారు.

వైభవంగా జెండా పండుగ



జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ విశ్వశాంతి

నందిగాం: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని మంగళవారం ఘనంగా జరిపారు. మండల కార్యాలయ ఆవరణలో ఎంపీపీ యర్ర విశ్వశాంతి, జడ్పీ ఉన్నత పాఠశాల, పశు వైద్యశాల ఆవరణలో జడ్పీటీసీ సభ్యుడు కె.బాలకృష్ణారావు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరరావు, పంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సర్పంచ్ నడుపూరు శ్యామల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యుడు ఎస్.చలమయ్య, బీసీ వసతి గృహం ఆవరణలో ఎంపీటీసీ సభ్యురాలు కొన్ని జగదీశ్వరి, ఆదిత్య కళాశాల ఆవరణలో వి.కాంతారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే పోలీస్‌స్టేషన్ ఆవరణలో హెచ్‌సీ శేషు, హరిదాసుపురం ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీ డాక్టర్ కె.విశ్వనాథం, కాపుతెంబూరు ఉన్నత పాఠశాలలో మండల ఉపాధ్యక్షురాలు పి.ధనలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. రెడ్‌క్రాస్ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కన్వీనర్ బొడ్డ కృష్ణారావు నేతృత్వంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపారు. విద్యాలయాల ఆవరణలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు



టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సాంస్కృతిక ప్రదర్శన



టెక్కలి అమ్మఒడి పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన

టెక్కలి: డివిజన్ కేంద్రం టెక్కలిలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా ఎగురవేత, పిల్లలు దేశ నేతల గూర్చి పాడిన పాటలతో సందడిగా మారింది. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల కార్యాలయంలో ఎంపీపీ మట్ట సుందరమ్మ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కృష్ణవేణి బెహరా, పీఆర్ ఈఈ కార్యాలయం వద్ద ఈఈ గుప్తా, పశుసంవర్ధక శాఖ ఏడీ కార్యాలయం వద్ద డీడీ ఎం.కరుణాకర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద జడ్జి పి.శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఎక్సైజ్ స్టేషన్ వద్ద సీఐ సంతోష్‌కుమార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ జి.రాజేష్, అగ్నిమాపక కేంద్రం వద్ద ఫైర్ ఆఫీసర్ లక్ష్మణరావు, ఇందన శకట తనిఖీ కార్యాలయం వద్ద ఎంవీఐ రమణ, ఆర్అండ్‌బీ ఈఈ కార్యాలయం వద్ద ఈఈ ఎస్.రామినాయుడు, వంశధార ఈఈ కార్యాలయం వద్ద ఈఈ బి.శ్రీహరి, ఏరియా ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ కణితి కేశవరావు, మైన్స్ కార్యాలయం వద్ద ఏడీ రమణరావు, ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద డీఈఈ ఇ.గిరీశ్వరరావు జెండా ఎగురవేశారు. పీఏసీఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు దవళ కృష్ణారావు, దేవాదాయ శాఖ వద్ద ఈవో గురునాథరావు, ఎంఆర్‌సీలో ఎంఈవో బసవల అప్పలస్వామి, వ్యవసాయ



టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

శాఖ ఏడీ కార్యాలయం వద్ద ఏడీ రోణంకి రవిప్రకాష్, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో భవాని, శాఖా గ్రంథాలయం వద్ద టి.వైకుంఠరావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పి.ఆనందరావు, టీడీపీ కార్యాలయం వద్ద బగాది శేషగిరి, బీజేపీ కార్యాలయం వద్ద హనుమంతు ఉదయభాస్కర్, వైసీపీ కార్యాలయం వద్ద పేడాడ తిలక్, వైశ్య చౌల్ట్రీ వద్ద వర్తక సంఘ అధ్యక్షుడు లాడి శ్రీనివాస్, ఇంటిగ్రేటెడ్ వసతి గృహం వద్ద సంక్షేమాధికారి విజయకుమారి, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం వద్ద చింతాడ పార్వతీశం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు సత్తారు ఉషారాణి జాతీయ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ సిహెచ్.తిరుపతిరావు, విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ పినకాన జోగారావు, విశ్వజ్యోతి జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ జామి గోవిందరావు, మథర్ థెరిస్సా, ఐటీఐ వద్ద పైల నారాయణ, జడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద హెచ్‌ఎం అరుణకుమారి, అమ్మఒడి స్కూల్ వద్ద బరాటం శ్రీనివాసరావు, రవీంద్రభారతి స్కూల్ వద్ద మళ్లా మధులత, బీఎస్‌జేఆర్ జూనియర్ కళాశాల వద్ద కరస్పాండెంట్ కోత మురళీధర్, అరుణా విద్యాలయం వద్ద హెచ్‌ఎం మల్లేశ్వరరావు, బీసీఆర్ స్కూల్ వద్ద రాధాచరణ పట్నాయక్ జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే రావివలస, నర్సింగపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలల వద్ద జడ్పీటీసీ సభ్యురాలు కర్ణిక సుప్రియ, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో డైరెక్టర్ నాగేశ్వరరావు, సీతాపురంలో సర్పంచ్ బెండి రజనీకుమారి, పోలవరంలో సర్పంచ్ గురువెల్లి చిన్నంనాయుడు, రాధావల్లభాపురంలో బగాది శేషగిరి, లింగాలవలసలో సంపతిరావు రాఘవరావు, లక్ష్మి, పెద్దసానలో కోత శివయ్య, పాతనౌపడ, రాళ్లపేట ఎంపీయూపీ పాఠశాలలో పరపటి చిన్నయ్యరెడ్డి, కె.కొత్తూరులో సర్పంచ్ మక్క శంకరరెడ్డి, మేఘవరంలో సర్పంచ్ అల్లు మాధవరావు, తిర్లంగిలో దవళ రజిని జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

ఊరూ వాడా...

సంతబొమ్మాళి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కర్రి కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యురాలు లమ్మత లక్ష్మి కాశీపురం, బృందావనం, డీజీపురంలో జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.రామారావు, సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ వద్ద ఏఎస్ఐ కృష్ణారావు, బోరుభద్రలో సర్పంచ్ వజ్జ రాములు, మలగాంలో సర్పంచ్ బుచ్చ మురళీకృష్ణ, సంతబొమ్మాళిలో సర్పంచ్ పప్పు భాగ్యలక్ష్మి, మరువాడలో వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, మేఘవరంలో సర్పంచ్ రాజశేఖర్, మూలపేటలో జీరు భీమారావు జాతీయజెండా ఎగురవేశారు. అన్ని పాఠశాలల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

సంతబొమ్మాళిలో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఎంపీపీ కృష్ణవేణి, తదితరులు



భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి



నందిగాం: కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

టెక్కలి: శ్రీకృష్ణాష్టమిని టెక్కలిలో మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక చిన్నకంద్రవీధి, పెద్దకంద్రవీధుల్లో ఏర్పాటుచేసిన మండపాల వద్ద హరేరామ... హరేకృష్ణ భజనలతో ఈ ప్రాంతం మారుమోగింది. టెక్కలి-తొలుసూరుపల్లి రోడ్డులోని శ్యామసుందరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. చిన్నబ్రాహ్మణ వీధిలో రాధాకాంత మఠం వద్ద మహంత్ మదన్‌గోపాల్ దాస్‌జీ మహరాజ్ నేతృత్వంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. శాసనాం పంచాయతీ కొండభీంపురంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమిని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నగరసంకీర్తన, శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు, పురాణ కాలక్షేపం, గీతా పారాయణం, నారాయణసేవ, చల్లపడితలు కొట్టడం వంటి కార్యక్రమాలు జరిపించారు. కార్యక్రమంలో నిత్యాంత స్వామి, ప్రకాశనంద స్వామి, నిర్వీష్యానంద స్వామి, పెద్దింటి లచ్చయ్య, గురునాద్ యాదవ్, గండేటి భీమారావు, బర్ల తవిటయ్య, శాసనాం సర్పంచ్ బందాపు అప్పన్న, రాధాచరణ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెంటూరు వెంకటేశ్వర ఆలయంలో...

పెంటూరు(నందిగాం): నందిగాం పంచాయతీ పరిధి పెంటూరులోని వెంకటేశ్వర ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బొడ్డ జనార్దనరావు, అప్పలస్వామి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు రవిరామాచార్యులు నేతృత్వంలో విశేష పూజలు జరిపారు. అనంతరం ఉట్టి సంబరం, గోపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బొడ్డ కృష్ణారావు, నారాయణరావు, ఏవీపీ ఠాగూర్, ఎ.ప్రభాకరరావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను విస్మరిస్తారా!

సంతబొమ్మాళి: మండలంలోని ఉమిలాడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవానికి సర్పంచ్‌ను ఆహ్వానించకపోవడంపై కిల్లి రామ్మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ జాతీయ జెండా ఆవిష్కరించాలని ప్రోటోకాల్ ఉన్నా ఉమిలాడ ఉపాధ్యాయులు విస్మరించారన్నారు. సర్పంచ్‌ను ఆహ్వానించకుండా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎలా జరుపుతారని ప్రశ్నించారు.

నేటినుంచి నిరవధిక సమ్మె

రాజాంఅర్బన్: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు నియమించిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టు అమలుపై కేంద్రం చేస్తున్న తత్సారాన్ని నిరసిస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు సంఘం రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి యు.శశిభూషణరావు తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేఖరులతో మాట్లాడుతూ.. కమిటీ సూచించిన కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోలేమని కేంద్రప్రభుత్వం చెబుతుండడంతో తపాలా ఉద్యోగులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కమిటీ రిపోర్టును అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



టీడీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కావలి ప్రతిభాభారతి

రాజాంరూరల్/రాజాంఅర్బన్: పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాలను స్థానిక ప్రజాప్రతినిధులు ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. నగరపంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే కంబాల జోగులు జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు పాటుపడ్డారని, వారిని గుర్తు చేసుకుని ఆశయాలు నెరవేర్చేందుకు పాటుపడా లన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు టంకాల పాపినాయుడు, నాయకులు పాలవలస శ్రీనివాసరావు, కరణం సుదర్శనరావు, వంజరాపు విజయ్‌కుమార్, ఏఈ జి.సురేష్, టీపీఆర్వో కామేశ్వరరావు, టీపీవో రూప్సీ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో టీడీపీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి జెండా ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నూతన కమిటీ చైర్మన్ పైల వెంకటరమణ, బోర్డు సభ్యులు నిరంతరం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జడ్డు ఉషారాణి, సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ కావలి గ్రీష్మాప్రసాద్, పార్టీ నాయకులు వంగా వెంకటరావు, శాసపు రాజేష్, చిగురుకోట రంగారావు, గార గున్నంనాయుడు, టంకాల కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు. టీడీపీకార్యాలయం ఆవరణలో కావలి ప్రతిభాభారతి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే టీడీపీ ధ్యేయమన్నారు. ఈసందర్భంగా మెంతిపేట ఎస్సీ కాలనీ విద్యార్థులకు స్థానిక నాయకుడు అద్దంకి గోపి రూ. 5 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో బెజ్జి గౌరునాయుడు, శాసపు కేశవనాయుడు తదితరులు ఉన్నారు. సామాజిక ఆసుపత్రి ఆవరణలో నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి జెండా ఆవిష్కరించారు. కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి బి.శోభాకుమారి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు వై.శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జడ్డు ఉషారాణి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జడ్పీటీసీ సభ్యుడు టంకాల పాపినాయుడు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాళ్ల వేదవ్యాస్, కృష్ణయాజీ, బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో కృష్ణకుమారి, వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కంబాల జోగులు, బీజేపీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కోటగిరి నారాయణరావు జెండాలను ఎగురవేశారు. పోస్టల్ బ్రాంచ్ కార్యాలయం వద్ద ఐపీవో కె.చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ కార్యాలయం వద్ద ఏడీ ఎస్.మన్మధరావు, ఎస్‌ఎల్‌టీఎన్ కళాశాల వద్ద కరస్పాండెంట్ తుమ్మి తవిటినాయుడు, ఎస్ఎస్ ఎన్ డిగ్రీకళాశాల ఆవరణలో కరస్పాండెంట్ సాకేటి సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ ఆవరణలో పాత్రికేయుడు టంకాల సత్యంనాయుడు, ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో ప్రిన్సిపాల్ కె.నర్సింహులు, జీఎంఆర్‌ఐటీ ఆవరణలో ప్రిన్సిపాల్ సీఎల్‌వీఆర్‌ఎస్‌వీ ప్రసాద్, జీసీఎస్ఆర్ డిగ్రీ, జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాళ్లు కేవీఏ నాయుడు, పురుషోత్తమరావు, కస్తూర్బా పాఠశాల ఆవరణలో ప్రత్యేకాధికారి పి.శారద, ప్రభుత్వ బాలుర, బాలికల వసతి గృహాల్లో వార్డెన్లు ఆనందరాజు, స్వర్ణమణి, సూర్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఒమ్మి ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ వంగా వెంకటరావు జెండా ఎగురవేసి ప్రతిభ పొందిన పది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. మూగ, చెవిటి పాఠశాలలో కావలి గ్రీష్మాప్రసాద్, అగ్నిమాపక కేంద్రం ఆవరణలో ఇన్‌చార్జి ఫైర్ అధికారి అప్పలనాయుడు, జీఎస్ఆర్ కళాశాల ఆవరణలో పెంకి భూషణనాయుడు, నారాయణ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, చైతన్యకళాశాల, పాఠశాలల్లో ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, సన్ స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ కె.సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్ జెండా ఎగురవేశారు. గాంధీ వేషధారణలో ఓ చిన్నారి ప్రదర్శన ఆకట్టుకుంది. ఐసీడీఎస్ కార్యాలయంలో పీవో కె.వసుందరాదేవి, ట్రెజరీ, సబ్ ట్రెజరీ కార్యాలయాల ఆవరణల్లో స్టీఫెన్, ఈశ్వరమ్మ, పంచాయతీ సబ్‌డివిజన్ కార్యాలయ ఆవరణలో ఎన్.సీతంనాయుడు, తోటపల్లి కార్యాలయంలో ఈఈ సీహెచ్ రామచంద్రరావు, ఆర్‌అండ్‌బీ డీఈ జనార్దనరావు జెండా ఎగురవేశారు. రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ కార్యాలయంలో ఎస్.పురుషోత్తమ్‌కుమార్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్ జెండా ఆవిష్కరించారు. ఏఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వస్త్రపురి కాలనీలో సూర్య సరస్వతి శిక్షణ కేంద్రం విద్యార్థులు భరతమాత, గాంధీ తదితర వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు. అంతకాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మొగిలివలసకు చెందిన ఎస్.రమణమూర్తి, జె.గణనాథ, ఎల్.అన్నంనాయుడు తదితరులు బీరువాను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయశ్రీ పాల్గొన్నారు.



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



వంగర: జెండా ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు



బాలికల ప్రదర్శన

గాంధీజీకి ఘన నివాళి

రాజాంరూరల్: పట్టణంలోని గాంధీ వీధిలో స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త కొత్తా అనంతరావు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధి కొత్తా సాయిప్రశాంత్ కుమార్, ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, తరిశెట్టి శ్రీనివాస్‌కుమార్, పురిపండ వెంకటేష్ పాల్గొన్నారు.



గాంధీజీకి నివాళర్పిస్తున్న దృశ్యం

అలరించిన చిన్నారుల ప్రదర్శనలు

సిరిపురం(సంతకవిటి): సిరిపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాలికలు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. జాతీయ జెండాను చేతపట్టి చేసిన ప్రదర్శనలు పలువురిని అబ్బురపరిచాయి. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



రాజాంరూరల్: నగరపంచాయతీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగులు



కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న జడ్జి



ఒమ్మిలో విద్యార్థినికి నగదు బహుమతి





సంతకవిటి, జీఎస్ పురంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ అక్కమ్మ, టీడీపీ నాయకుడు అప్పలనాయుడు

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

రేగిడి: స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాల్సిన అవసరం ఉందని వైస్ ఎంపీపీ కిమిడి రామకృష్ణంనాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు మంతిన ఉషారాణి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఆవరణల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. రేగిడి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు పీహెచ్‌సీలో వైస్ ఎంపీపీ రామకృష్ణంనాయుడు జెండాను ఎగురవేశారు. గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో ఎంపీటీసీ సభ్యులు జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమా ల్లో ఎంపీడీవో బాసూరి శంకరరావు, ఎంఈవో ఎంవీ ప్రసాదరావు, తహసీల్దార్ బి.సూరమ్మ, డీటీ సూరు నర్సింహమూర్తి, డివిజన్ వీఆర్వోల సంఘ అధ్యక్షుడు వంజరాపు రమేష్ నాయుడు, ఏపీవో అరుణకుమారి, ఏపీఎం గోవిందరావు, వైద్యాధికారి పి.పవన్‌కుమార్ పాల్గొన్నారు.



రేగిడి: దివ్యాంగ విద్యార్థులకు బహుమతుల ప్రదానం

సంతకవిటి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో, తహసీల్దారు కార్యాలయాల వద్ద ఎంపీపీ పూడి అక్కమ్మ జెండా ఎగురవేశారు. పోలీసుస్టేషన్ ఆవరణలో హెడ్‌కానిస్టేబుల్ రాజశేఖర్, సంతకవిటి, సిరిపురం, మామిడపల్లి, మండాకురిటి, వాల్తేరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సర్పంచ్‌లు జె.కృష్ణ, మొయ్యి అరుణకుమారి, కొల్ల రేవతి, సమతం బాలామణి, జి.శార్వాణమ్మ జెండా ఆవిష్కరించారు. జీఎస్‌పురం ఉన్నత పాఠశాలలో టీడీపీ సీనియర్ నాయకుడు కె.అప్పలనాయుడు, సక్సెస్ పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు ఇనమల మురళీకృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్ చార్జి ప్రిన్సిపాల్, బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో వార్డెన్లు జెండా ఆవిష్కరించారు. పలు పాఠశా లల్లో ఎంపీటీసీ సభ్యులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో వేణుగోపాలనాయుడు, డీటీ యూకే గౌడ్ తదితరులు పాల్గొన్నారు. శేషాద్రిపేట సంతోషి పబ్లిక్‌స్కూల్‌లో కరస్పాండెంట్ తమ్మినేని సింహాచలం, డైరెక్టర్ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

వంగర: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అప్పారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామారావు, ఎమ్మార్సీలో ఎంఈవో వై. దుర్గారావు, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ వెంకటేష్, పీహెచ్‌సీలో వైద్యాధికారి దత్తి అనిల్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. వివేక్‌మాస్టర్‌మైండ్ పాఠశాలలో జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, రుషింగి పాఠశాలలో ఎంపీపీ వై.అమ్మడమ్మ పతాకావిష్కరణ చేశారు. అన్ని పాఠశాలల్లో జెండా పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. వివేక్‌మాస్టర్ మైండ్ పాఠశాలలో విద్యార్థులు భరతమాత, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. శ్రీహరిపురం ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు లోలుగు విశ్వేశ్వరరావు, పేరల కృష్ణవేణిలను సత్కరించారు.


పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

శాస్త్రోక్తంగా ఆలయ ప్రారంభోత్సవం

పాతశ్రీకాకుళం: పాలకొండ రోడ్డులో ఉన్న శ్రీరామమందిర పునఃప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీరామపట్టాభిషేక చిత్రపటావిష్కరణ కూడా చేపట్టారు.అర్చకులు తెన్నేటి ప్రకాష్, ఆదిత్యశాస్త్రి, సునీల్‌శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరపూజ, పంచగవ్య ప్రాసన, దీక్షారక్షాధారణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి తిరువీధి నిర్వహించారు.

సుదీర్ఘ పోరాట ఫలితమే.. గౌతు శిరీష

(శ్రీకాకుళం సిటీ)

సుదీర్ఘ పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గౌతు శిరీష పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. శిరీష జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో తెలుగు వారు కీలక పాత్ర పోషించారని, దేశభక్తి జాతీయ భావాల్లో తెలుగువారు ఎవరికీ తీసిపోరని.. అందరికీ ముందుంటారని కొనియాడారు. ఈ ఉద్యమంలో జిల్లాకు చెందిన గౌతు లచ్చన్న కీలకపాత్ర పోషించారని, రాజకీయాలు వేరు, అధికారం వేరు అన్న నినాదంతో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారన్నారు.టీడీపీ స్ఫూర్తితో దేశంలో ఎన్నో ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించాయని గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ఆ వేదికపైనే తీసుకున్న నిర్ణయాలు నవ్యాంధ్ర ప్రస్థానంలో ఒక కొత్త చరిత్రను నమోదు చేశాయన్నారు. రైతు రుణ విముక్తి, డ్వాక్రా రుణాల ఉపశమనం, పింఛన్ల పెంపు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు, స్వచ్ఛమైన మంచినీరు, బెల్ట్ షాపుల రద్దు అంశాలపై సంతకాలు చే శారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రతి ఆంధ్రుడు ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో కసిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేను సైతం అన్న రీతిలో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి లంక నారాయణరావు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు మెట్ట సుజాత, జిల్లా పార్టీ నాయకులు గుమ్మా నాగరాజు, ఎస్వీ రమణ మాదిగ, నగర పార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, నాయకులు జాక శ్యామసుందరరావు, బుర్రి మధు, సూరిబాబు, కరగాన భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.


పతాకావిష్కరణ చేస్తున్న గౌతు శిరీష

కలెక్టరేట్ ప్రాంగణంలో....

కలెక్టరేట్ : ఎంతో మంది ప్రాణాలు త్యాగం చేసి దేశ స్వాతంత్ర్యాన్ని సాధించారని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో ఎంతోమంది అశువులుబాశారన్నారు. వారి ఆశయసాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. దేశాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్థులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కెవీఎన్ చక్రధర్‌బాబు, జేసీ-2 రజనీకాంతరావు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న కలెక్టర్


సిబ్బందికి స్వీట్లు అందిస్తున్న కలెక్టర్

● భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో...

శ్రీకాకుళం సిటీ: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకుని నగర వీధుల్లో ఘనంగా తిరంగా యాత్ర చేపట్టారు. తొలుత నగర పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు పూడి తిరుపతిరావు మాట్లాడుతూ దేశంలో యువతకు దేశభక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో బీజేపీ ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్యానికి కారణమైన క్విట్ ఇండియా స్ఫూర్తితో సంకల్ప్‌కే సిద్ధి కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్రతి పౌరుడు దేశం కోసం ప్రతిజ్ఞ చేసి నవ భారత నిర్మాణానికి కృషి చేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యానికి అందించేందుకు కృషి చేసిన మహానుభావుల కృషిని, త్యాగాలకు దేశ ప్రజలకు వివరించే ఉద్దేశ్యంతో పార్లమెంట్ సభల్లో, కేంద్ర మంత్రుల ఆధ్వర్యంలో సభలు ఏర్పాటుచేసినట్టు వివరించారు. కోటగిరి నారాయణరావు, జి.భాగ్యలక్ష్మిచల్లా వెంకటేశ్వరరావు, నాయకులు దుప్పల రవీంద్రబాబు, అట్టాడ రవిబాబ్జీ, సంపతిరావు రమణమూర్తి, నగరంలోని వివిధ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.


పతాకావిష్కరణ చేస్తున్న బీజేపీ నేతలు

మువ్వన్నెల రెపరెపలు

కలెక్టరేట్/డై అండ్‌నైట్ జంక్షన్ : నగరంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో కూడా పతాకావిష్కరణ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

● జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో సైనిక సంక్షేమాధికారి సత్యానందం పతాకావిష్కరణ చేశారు. ● జిల్లా జైలులో ఇన్‌చార్జ్ పర్యవేక్షణాధికారి పి.వేణుగోపాల్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బి.కృష్ణారావు, బి. కుమార్‌స్వామి, ఎం.శ్రీనివాసరావు, సీహెచ్ కిరణ్ పాల్గొన్నారు.● బాష్యం స్కూల్‌లో ప్రిన్సిపాల్ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ● ఆదిత్య డిగ్రీ కళాశాలలో సంస్థ చైర్మన్ శేషారెడ్డి, డైరక్టర్ డీఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ ఎ.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటప్పారావు తదితరులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ● కాకివీధిలో గల మహర్షి విద్యామందిరంలో ప్రిన్సిపాల్ పతాకావిష్కరణ చేశారు. ● గురజాడ విద్యాసంస్థల అధినేత జీవీ స్వామినాయుడు పతాకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ● స్థానిక గవరవీధిలో విజ్ఞానభారతి విద్యాలయంలో ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావుపట్నాయక్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ● శాంతినికేతన్ జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ సురంగి మోహనరావు పతాకావిష్కరణ చేశారు.


శాంతినికేతన్ కళాశాలలో..


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ ధనలక్ష్మి

జిల్లా పరిషత్‌లో...

శ్రీకాకుళం సిటీ: పంద్రాగస్టు స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యసాధనలో జిల్లాకు చెందిన చౌదరి సత్యనారాయణ, గౌతు లచ్చన్న వంటి ప్రముఖులు పాల్గొని సిక్కోలు ఖ్యాతిని చాటిచెప్పారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

● రైస్‌మిల్లర్స్ భవనంలో..

శ్రీకాకుళం జిల్లా రైస్‌మిల్లర్స్ భవనంలో సంఘ ప్రతినిధులు జాతీయజెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్యదినోత్సవ ప్రాముఖ్యతను గుర్తుచేసుకున్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. జిల్లా రైస్‌మిల్లర్స్ సంఘ అధ్యక్షుడు శాసనపురి మురళీకృష్ణ, తంగుడు సీతారామరాజు, లాడి రమేష్, తంగుడు నాగేశ్వరరావు, లాడి హరిబాబు, ముద్దాడ సూర్యనారాయణ, మిల్లర్లు లోకనాథం, చిట్టిబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో...

● జిల్లా పోలీస్ కార్యాలయంలో..

శ్రీకాకుళం: జిల్లా పోలీసు కార్యాలయం (డీపీఓ)లో స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా జాతీయ జెండాను ఎస్పీ త్రివిక్రమవర్మ ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కృషిచేయాలన్నారు. హిరమండలం వద్ద జరుగుతున్న ఆందోళనల సమయంలో పోలీసులు చాలా ఓపిగ్గా వ్యవహరించడం... విధుల పట్ల అంకితభావాన్ని గుర్తుచేస్తుందని కితాబునిచ్చారు. సేవాపతకాలు పొందిన 12 మందిని, అలాగే ప్రశంసాపత్రాలను అందుకున్న 27 మందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ షేక్‌షరీనాబేగం, డీఎస్పీలు భార్గవరావునాయుడు, పి.మురళీధర్, జి.చంద్రబాబు, కృష్ణమూర్తినాయుడు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ

వైభవంగా అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

పొందూరు: మండలంలోని కేశవదాసుపురంలో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయ 4వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గాడు నారాయణరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రత్యేక పూజలు చేపట్టారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

- వాడవాడలా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

ఆమదాలవలస/రూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వాడవాడలా మువ్వన్నెల జెండా ఎగురవేశారు.

మున్సిపల్ కార్యాలయంలో...

మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ తమ్మినేని గీత అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రీస్కూల్ విద్యార్థులకు రోటరీ సహాయంతో అందజేసిన యూనిఫాంలను అందజేశారు. గత ఏడాది లక్ష్మీనగర్ పాఠశాలలో పదికి పది పాయింట్లు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున అందజేశారు. పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేపట్టారు. పురపాలనలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మెమొంటోలను, సన్మాన పత్రాలను అందించారు. రోటరీ తరపున వైద్యుడు పి.తాతయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల డ్యాన్స్ పార్టీ వారు చేసిన సంస్కృతిక కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, కమిషనర్ బొడ్డేపల్లి రాము, వైస్ చైర్మన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాతిన గడ్డెయ్య, కౌన్సిలర్లు రెడ్డి గౌరి, కె.సుప్రియ, చెంచల భారతి, సనపల కొండయ్య, రుప్ప రామచంద్రరావు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు పాతిన గడ్డెయ్య, పేడాడ సన్యాసప్పారావు, పేడాడ సూరపునాయుడు, బెండి రవికాంత్, చింతాడ అప్పారావు, సర్పంచ్ ముచ్చ రామారావు, షేక్ మదీనా తదితరుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాతిన గడ్డెయ్య మెయిన్‌రోడ్డులో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు బొనెల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో...

ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జి జడ్జి షేక్ మీరా ఖాసీమ్ షాహెబ్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు చింతాడ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆర్.చిరంజీవి, కార్యదర్శి బి.లక్ష్మణరావు, సీనియర్ న్యాయవాది చాపర రమేష్, కె.త్రినాథరావుతో పాటు బి.రమణమూర్తి, టి.అన్నంనాయుడు, కేవీ రమణమూర్తి పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో...

రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ చంద్రశేఖర్ రాజా జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఏఈఎన్ గురునాథరావు, సీటీఐ రత్న కుమార్, సీజీఎస్ రమణ, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ సందీప్ కుమార్, రైల్వే యూనియన్ నాయకులు ఎం.రవి, ఎస్.దంతేశ్వరరావుతో పాటు చీఫ్ బుకింగ్ సూపర్‌వైజర్ ఎల్.ఆనంద్ పాల్గొన్నారు.

టీఎస్ఆర్ కళాశాలలో డైట్ ప్రిన్సిపాల్ బుడుమూరు సూర్యారావు, మెట్టక్కివలస హైస్కూల్‌లో ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో...

మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ తమ్మినేని భారతమ్మ జెండా ఆవిష్కరణ చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో ఎంఎ హాబీబ్ అధికారులు పాల్గొన్నారు. పోలీసు సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ డి.నవీన్ కుమార్ జెండా ఆవిష్కరణ చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఐ జి.వాసుదేవరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.





అంగన్‌వాడీ పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గీత, బైక్ ర్యాలీ చేపడుతున్న బీజేపీ నాయకులు

పొందూరు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. లోలుగు, పిల్లలవలస, కింతలి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యుడు లోలుగు శ్రీరాముల నాయుడు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సువ్వారి దివ్య, స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కోరుకొండ జయలక్ష్మి, పీఏసీఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు కూన సత్యనారాయణ, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి జేవీ రత్నకుమారి మార్కెట్ కమిటీలో అధ్యక్షుడు అన్నెపు రాము జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వరప్రసాదరావు ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐ బేగం, పోలీస్‌స్టేషనలో ఎస్ఐ బాలరాజు, ప్రభుత్వ ఆసుపత్రిలో కమిటీ అధ్యక్షుడు డి.సూరిబాబు, తోలాపి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు, హెచ్ఎం పి.అప్పలనాయుడు, కె.భూలక్ష్మి, ఆటో యూనియన్ కేంద్రం వద్ద బీఎంఎస్ అధ్యక్షుడు ఎ.అక్కలనాయుడు, అక్క మాంబ గ్రంథాలయంలో, సబ్ రిజిష్టర్ కార్యాలయంలో సబ్ రిజిష్టర్ గోవర్ధనరావు జెండా ఎగురవేశారు. మండల రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ జెండాను ఎగురవేశారు. స్థానిక మానసవేణి పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన భారీ ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాల విద్యార్థుల విచిత్ర వేషధారణలు అబ్బురపరిచాయి. విద్యార్థుల ప్రదర్శనలను మెచ్చి స్థానిక జడ్జి బహుమతులు అందించారు.

సరుబుజ్జిలి: మండలంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల తహసీల్దారు కార్యాలయం ఆవరణలో తహసీల్దారు ప్రభాకర్ జేమ్స్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో జాతీయ గీతాలు పాడించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ కేవీజీ సత్యనారాయణ అధ్యక్షతన ఎంపీడీవో ఎం.పావని కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ కిల్లి సిద్దార్థ అధ్యక్షతన, జవహార్ నవోదయ విద్యాలయం (వెన్నెలవలస)లో ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలోను, శ్రీవెంకట సాయి విద్యాలయంలో కరస్పాండెంట్ కూన జగన్నాథం ఆధ్వర్యంలోను, శ్రీ వెంకట నరసింహ ఇంగ్లీష్ మీడియం కాన్వెంటు ఆవరణలో కరస్పాండెంట్ జి.సింహాచలం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు.





మానసవేణి విద్యార్థుల ర్యాలీ, సరుబుజ్జిలిలో జెండా ఎగుర వేస్తున్న దృశ్యం

బూర్జ మండలంలో..



తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం

బూర్జ: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబ్జీరావు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ జనార్ధనరావు, జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ వేపారి లక్ష్మీనారాయణ, అప్పలపేట ప్రాథమిక పాఠశాల వద్ద సర్పంచ్ పైల రామమూర్తి పతాకావిష్కరణ చేశారు. అలాగే అన్ని పాఠశాలల వద్ద హెచ్ఎంలు పతాకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అప్పలపేట గ్రామంలో యూపీ పాఠశాల విద్యార్థులకు డీలర్ చోడి వెంకటరమణ నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, తిరుపతిరావు, రామ్మోహన్‌రావు, గిరడ నీలయ్య, గిరడ కేశవరావు, అరుణ పాల్గొన్నారు.

ఉత్తమ చేనేత కార్మికులకు సన్మానం



కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

పొందూరు: నాణ్యమైన వస్త్రాలు నేసి, పెద్ద మొత్తంలో మజూరులు సాధించిన చేనేత కార్మికులకు స్థానిక సాయిబాబా చేనేత సహకార సంఘ కార్యవర్గం ఘనంగా సన్మానించింది. ఏడాదిలో పొందిన మజూరులు, వస్త్రాల నాణ్యత ఆధారంగా పొందూరుకు చెందిన జాడ శ్రీనివాసరావు, ఎర్ర సుభద్రమ్మ, దేవరవలసకు చెందిన సప్పటి నమశ్శివాయలను సంఘం అధ్యక్షుడు గంపల వీరభద్రస్వామి, మేనేజర్ వట్టం శ్రీనివాసరావు సన్మానించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మిలినీయం మార్చ్‌ను విజయవంతం చేయండి

ఆమదాలవలస: విజయవాడలో ఏపీసీపీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న మిలీనియం మార్చ్ కార్యక్రమంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏపీసీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. లక్ష్మీనగర్ మున్సిపల్ పాఠశాలలో మంగళవారం సమావేశమై ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 2004 తరువాత ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన వారికి ప్రభుత్వం పించన్ విధానం తొలగించిందన్నారు. ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల బలం ప్రభుత్వానికి తెలిసే విధంగా మిలీనియం మార్చ్‌లో పాల్గొని ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని కోరారు.



మాట్లాడుతున్న ఏపీసీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ

సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బి.శోభనబాబు, జిల్లా కార్యదర్శి పూర్ణచంద్రరావు, అసోసియేట్ అధ్యక్షుడు జి.భాస్కరరావు, ఆమదాలవలస శాఖ అధ్యక్షుడు వి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలోనూ జాతిపిత విగ్రహం ఉండాలి

పొందూరు: ప్రతి పాఠశాలలోనూ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ఉండాలని తోలాపి సర్పంచ్ పప్పల సత్యవతి, ఎంపీటీసీ సభ్యుడు పప్పల దాలినాయుడు, హెచ్ఎం భూలక్ష్మి అన్నారు. తోలాపి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు మాట్లాడుతూ తమ పెద్దలు పెదసింహాద్రి నాయుడు, నారాయణమ్మల పేరున పాఠశాలలో విగ్రహం ఏర్పాటు చేయడం గౌరవంగా ఉందని అన్నారు.



విగ్రహం ఆవిష్కరిస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

- ఆర్టీసీ ఉద్యోగి రూ.15వేలు వితరణ

పొందూరు: మండలం తోలాపి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి పప్పల రాధాకృష్ణ సుమారు రూ.15 వేలు విలువచేసే పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని 175 మంది విద్యార్థులకు ఆంగ్ల నిఘంటువులను అందించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలను ఎప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.భూలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు అప్పలనాయుడు, సర్పంచ్ పి.సత్యవతి, పి.రమేష్, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను అందిస్తున్న దృశ్యం

17 నుంచి కంచి కామాక్షికి విశేషపూజలు

పొందూరు: మండల కేంద్రంలోని కంచి కామాక్షి అమ్మవారి ఆలయంలో ఈనెల 17వ తేదీనుంచి స్వర్ణ కంచి కామాక్షికి విశేష పూజలు, లక్ష్మీ కుబేర సామూహిక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 17వతేదీన విశ్వేశ్వర పూజలు, 18వ తేదీన ఉదయం 108 మంది మహిళలతో సామూహిక లక్ష్మీకుబేర విశేష పూజలు 19వతేదీన శనిత్రయోదశి సందర్భంగా శని భగవానునికి తైలాభిషేకం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆచంట సుజాత, రేపాక ధనలక్ష్మి, గొల్లపూడి ధనలక్ష్మి, బుడ్డెపు మహలక్ష్మిలు తెలిపారు.

'నిర్వాసితులకు న్యాయం చేయాలి'

హిరమండలం: వంశధార నిర్వాసితులకు అన్ని విధాలా న్యాయం చేసాకే గ్రామాలు ఖాళీచేయించాలని పీసీసీ సంయుక్త కార్యదర్శి కృష్ణవేణి అన్నారు. మంగళవారం ఆమె పాడలి, దుగ్గుపురం గ్రామాల్లో పార్యటించి నిర్వాసితులతో మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి పనులు చేస్తున్నారని నిర్వాసితులు చెప్పారు. సమస్యలు పరిష్కరించాకే పనులు చేయమంటే పోలీసులను రంగంలోకి దించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాకే పనులు ప్రారంభించాలని కృష్ణవేణి అన్నారు. ఆమె వెంట డి.నారాయణ తదితరులు ఉన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



పాతపట్నం: విశ్రాంత సైనికోద్యోగి అప్పయ్యను సన్మానిస్తున్న దృశ్యం



హిరమండలం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న అధికారులు, నాయకులు



కొత్తూరు: మండల కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ రాజేశ్వరి

పాతపట్నం: వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో సీఎస్‌డీటీ రమేష్, మండల కార్యాలయం, కస్తూర్బా పాఠశాల, మోడల్ స్కూల్‌లో ఎంపీపీ కొల్లా శారద పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పైల ప్రియాంక, ఆల్ఆంధ్రా రోడ్డులోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు రాజ్యలక్ష్మి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఆర్మీ ఉద్యోగి కొండాల అప్పయ్య, విశ్రాంత హెచ్ఎం మామిడి రాజేశ్వరరావును సన్మానించారు. సీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నల్లి సుజాత జాతీయ జెండా ఎగురవేశారు. కొరసవాడ అరుణోదయ పాఠశాల, సాయిగాయత్రీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ అధ్యక్షుడు జనార్దనరావు, పైల లచ్చుమయ్య, పైల బాబ్జి, కనకల నారాయణ, మడ్డు రామారావు పాల్గొన్నారు.

హిరమండలంలో...

హిరమండలం: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, తహసీల్దార్ ఎం.కాళీప్రసాదరావు వారి కార్యాలయాల వద్ద, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ ప్రకాశరావు, అవలింగి ఉన్నత పాఠశాల వద్ద జడ్పీటీసీ సభ్యురాలు ఎల్.కృష్ణవేణి జెండా ఎగుర వేశారు. అలాగే హిరమండలం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అందవరపు సూర్యకుమారి, పీహెచ్‌సీ వద్ద ఎంపీటీసీ సభ్యురాలు ఎం.రజని, చొర్లంగి పీహెచ్‌సీ వద్ద సర్పంచ్ అగదల లక్ష్మి, వంశధార కట్టడాల విభాగం కార్యాలయం వద్ద ఈఈ సీతారాంనాయుడు, గాయత్రి కళాశాల వద్ద డైరెక్టర్ జోగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. కేజీబీవీ వద్ద మండల ప్రత్యేక ఆహ్వానితుడు జి.చిట్టిబాబు జెండా ఎగురవేశారు.



ఎల్.ఎన్.పేట: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేటలో...

ఎల్.ఎన్.పేట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని వాడవాడలా వైభవంగా నిర్వహించారు. ఎంపీడీవో సిహెచ్.మోహన్‌ప్రసాద్, తహసీల్దార్ కె.అప్పారావు ఆధ్వర్యంలో వారి కార్యాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించగా ఎంపీపీ వొమ్మి కృష్ణవేణి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలతో ఇప్పుడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని, వారి సేవలు మరువలేనివని అన్నారు. ఎల్.ఎన్.పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎల్.మల్లేశ్వరరావు, తురకపేట జంక్షన్‌లోని శ్రీవెంకటేశ్వర పాఠశాలలో ప్రిన్సిపాల్ పి.సుజాత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని అన్ని పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మెళియాపుట్టిలో...

మెళియాపుట్టి: మండలంలో స్వాతంత్ర్య దినత్సోవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఎంపీపీ సలాన రాజేశ్వరి, నలంద పబ్లిక్ స్కూల్‌లో అనపాన రాజశేఖర రెడ్డి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ టి.భారతి, ఆరోగ్య కేంద్రం ఆవరణలో చైర్మన్ బసవ భాస్కరరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ జి.సురేష్‌బాబు, కస్తూర్బా పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు ఎన్.కళ్యాణి జాతీయ జెండా ఎగురవేశారు. పెద్దమడి గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బందపల్లి ఆశ్రమ పాఠశాలలో సర్పంచ్ చిన్నింటి గౌరమ్మ, చాపర పాఠశాలలో సర్పంచ్ పుణ్యవతి, పట్టుపురం, జోడూరు, మారడికోట పాఠశాలల్లో ఎంపీటీసీ సభ్యుడు భాస్కర్‌గౌడో, ముస్లిం మైనార్టీ పాఠశాలలో సయ్యద్ సిలార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ జె.చలమయ్య, ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు, వైద్యాధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో...

కొత్తూరు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆరిక రాజేశ్వరి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.సావిత్రి, వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గోగుల కృష్ణారావు, మెట్టూరు హైస్కూల్ వద్ద హెచ్ఎం మయూరి, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇన్‌చార్జ్ సీఐ సూరినాయుడు, పీఏసీఎస్ కార్యాలయం వద్ద మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎ.బైరాగినాయుడు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



మెళియాపుట్టి: కేజీబీవీలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఉత్తమ సేవలకు గుర్తింపు



శ్రీనివాసరావును సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

హిరమండలం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావును మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో శ్రీనివాసరావు ఉత్తమ సేవలు అందించినందుకు కార్యాలయం తరఫున సన్మానించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు గవర చిట్టిబాబు, ఎ.వి.సురేష్, గొర్లె రామశంకరరావు, ఎంఈవో రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న గోవిందరావు

పాతపట్నం: మండలంలోని పలు విద్యా సంస్థల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టీడీపీ నాయకుడు మామిడి గోవిందరావు మంగళవారం రూ.70 వేల నగదు ప్రోత్సాహకంగా అందజేశారు. సీది, రొంపివలస, ఆర్ఎల్‌పురం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఒక్కో పాఠశాలకు రూ.10 వేల చొప్పున ఇచ్చారు. అలాగే సీది జడ్పీ ఉన్నత పాఠశాలలో బెంచీలు, కుర్చీలు ఏర్పాటు చేసేందుకు రూ.15 వేలు పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. తీమరలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి పరిచేందుకు రూ.25 వేలు సర్పంచ్ ఇప్పిలి జయమ్మ చేతుల మీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ సభ్యుడు బండి రవివర్మ, ఇప్పిలి ధనుంజయరావు, ప్రధానోపాధ్యాయుడు వల్లభరావు, తదితరులు పాల్గొన్నారు.

'సదుపాయాలు కల్పించాకే స్థలాలు తీసుకుంటాం'

హిరమండలం: పునరావస కాలనీలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతే స్థలాలు తీసుకుంటామని హిరమండలంలోని బ్యారేజి సెంటర్ నిర్వాసితులు తేల్చి చెప్పారు. మంగళవారం వారు స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. హిల్ కాలనీలో తమకు కేటాయించిన పునరావాస కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ భవనం, పాఠశాల భవనం నిర్మించి ప్యాకేజీ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరికి ఐదు సెంట్ల స్థలం మంజూరు చేయాలన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని అధికారులకు చెప్పామన్నారు.

సమాచారమ్

నేడు పంచాయతీలకు మొక్కల పంపిణీ

ఎల్.ఎన్.పేట: మండలంలోని 9 పంచాయతీలకు మూడు వేల మొక్కలను బుధవారం పంపిణీ చేయనున్నట్లు ఐకేపీ ఏపీఎం ఎన్.ధనలక్ష్మి తెలిపారు. ఈ పంచాయతీల్లో 9 కిలోమీటర్ల పొడవున రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటించనున్నట్లు చెప్పారు. చొర్లంగి పంచాయతీ పరిధిలోని గోలుకుప్ప గిరిజన గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచేందుకు స్థలాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు.

'పాఠశాల అభివృద్ధికి పాటుపడదాం'

మెళియాపుట్టి: పాఠశాల అభివృద్ధికి అందరం కలిసి పాటుపడదామని చాపర జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన 1969వ సంతవ్సరానికి చెందిన విద్యార్థులు నిర్ణయించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అన్నిదానాల కంటే విద్యాదానం గొప్పదని అన్నారు. చాపర ఉన్నత పాఠశాలలో చదువుకున్న వారు ఎందరో ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణం చాపర ఉన్నత పాఠశాలకు చెందని, దీన్ని ఇలాగే కొనసాగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలకు విరాళాలు ఇవ్వగలిగితే కార్పొరేట్ పాఠశాలగా తయారవుతుందని, దీనివలన పిల్లలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల విష్ణు, హనుమంతు కృష్ణారావు, బి.సుందరమ్మ, వి.జ్ఞానారావు, టి.రమణ, సవరయ్య, సర్పంచ్ నాగేశ్వరరావు, గణపతిరావు, స్కూల్‌కమిటీ చైర్మన్ దారపు దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన 1969వ బ్యాచ్ విద్యార్థులు

జోరుగా మద్యం అమ్మకాలు

కొత్తూరు: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మద్యం అమ్మకాల నిషేధం ఉన్నప్పటికి గ్రామంలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. మంగళవారం కొత్తూరులో మద్యం దుకాణాలకు సీళ్లు వేసినప్పటికి పలు దుకాణాల్లో యథూచ్ఛగా మద్యం విక్రయించారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: నేనే రాజు నేనే మంత్రి

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: లై

సరోజని కుటుంబానికి వితరణ

లావేరు : స్థానిక పీహెచ్‌సీలో కాంట్రాక్టు ఏఎన్‌ఎంగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన సరోజని కుటుంబానికి పీహెచ్‌సీలో పనిచేస్తున్న సిబ్బంది మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి లావణ్య, సీహెచ్‌వో రాజగోపాల్, ఎంపీహెచ్‌వో సురేష్, పీహెచ్‌ఎన్ సుకన్య, హెచ్‌వీ హేమకుమారితో పాటు ఏఎన్‌ఎంలు, ఇతర సిబ్బంది కలిసి రూ.లక్షతో పాటు వెండి నగలు, దుస్తులను సరోజని కుమార్తె ఆర్.మెర్సీసుకీర్తికి అందజేశారు. కుటుంబ సభ్యులు కోరిక మేరకు ఏపీజీవీబీలో ఆర్.మెర్సీసుకీర్తి పేరున ఫిక్సిడ్ డిపాజిట్ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరోజని భర్త ఆర్.రాంబాబు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్య్ర సంబరాలు

నియోజకవర్గంలో స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. భరతమాతను బ్రిటీషర్ల చెర నుంచి తప్పించేందుకు ఎంతో మంది త్యాగధనులు కృషి చేశారన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛావాయువులను పీల్చగలుగుతున్నామని కొనియాడారు.

ఎచ్చెర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎంపీపీ బల్లాడ వెంకటరమ ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లా డారు. ఎంపీడీవో బీబీ మిశ్రో, ఏఈ పి.శ్రీవల్లి, ఎంఈవో కె.పున్నయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు జాతీయ జెండాను ఎగురవేశారు. డిప్యూటీ తహసీల్దార్ బలివాడ శ్రీహరిబాబు, రెవెన్యూ పరిశీలకులు కె.వైకుంఠరావు, వీఆర్వోలు పాల్గొన్నారు. ఎచ్చెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మెండ రాజారావు జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి కె.తిరుపతిరావు, మాజీ సర్పంచ్ జరుగుళ్ల శంకరరావు పాల్గొన్నారు. ఎచ్చెర్ల ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ జరుగుళ్ల విజయ కుమారి, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రామారావు జెండాను ఎగురవేశారు. పొన్నాడలో పంచాయతీ కార్యాలయం, వివిధ పాఠశాలల వద్ద సర్పంచ్ పంచిరెడ్డి దమయంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నారాయణపురం ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షుడు పంచిరెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ హారతి పాల్గొన్నారు.

శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో..

చిలకపాలెంలోని శివానీ ఇంజినీరింగ్ గ్రూప్ ఆఫ్ కాలేజీల ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శివానీ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు జామి సూర్యచంద్రరావు, సాయినా థరెడ్డి, దుప్పల వెంకటరావు, పి.దుర్గాప్రసాద్‌రాజు, ఎస్.శ్రీనివాస్, కె.దుర్గా శ్రీనివాస్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.మురళీకృష్ణ, డాక్టర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ బుడుమూరు శ్రీరామ్మూర్తి, ఇప్పిలి కిశోర్‌కుమార్, బుడుమూరు రాజా, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగోజీ రావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. నాగార్జున అగ్రికమ్ వద్ద వైస్‌ప్రెసిడెంట్ సీవీ రాజులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీజీఎం కెవీ రామగోపాల్, వర్మ, మురళీకృష్ణ పాల్గొన్నారు.

వర్సిటీలో..

స్వాతంత్య్ర ఫలాలు అందరికీ అందాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.చిరంజీవులు అన్నారు. వర్సిటీ ఆవరణలో స్వాతంత్య్ర దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి ఎం.రామారావు, వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.తులసీరావు, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ టి.కామరాజు, చీఫ్‌వార్డెన్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య పాల్గొన్నారు.



వర్సిటీలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం



తహసీల్దార్ కార్యాలయంలో...

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి



తహసీల్దార్ కార్యాలయం వద్ద

లావేరు : మండలంలో స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.వెంకటరావు, లావేరు పీహెచ్‌సీ వద్ద ఆస్పత్రి కమిటీ ఛైర్మన్ ముప్పిడి సురేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మీసాల శాంతమ్మ, ఏఎంసీ కార్యాలయంలో ఛైర్మన్ ఐ.తోటయ్యదొర, పోలీసుస్టేషన్ వద్ద ఎస్సై రామారావు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎం.సత్యవతి, తామాడ ఆదర్శపాఠశాల వద్ద సర్పంచ్ జి.శ్రీనివాసరావులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వక్తలు భారతదేశ ఔనత్యాన్ని చాటి చెప్పారు.



పొన్నాడలో జాతీయ జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ దమయంతి

జి.సిగడాం : మండలంలో స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయం, మోడల్ పాఠశాల ఆవరణలో ఎంపీపీ డొంక సూరిడమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.మురళీమోహన్‌కుమార్ మాట్లాడారు. జడ్పీటీసీ సభ్యురాలు టి.లక్ష్మి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు భూపతి శ్రీరామ్మూర్తి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు కోటేశ్వరమ్మ, బాలబొమ్మ మహలక్ష్మి, బి.వెంకటేశ్వరరావు, తహసీల్దారు టి.నర్సయ్య, ఎంఈవో ఎ.రవి, ఈవోపీఆర్డీ కె.భాస్కరమూర్తి పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న దృశ్యం

రణస్థలం : స్వాతంత్య్ర వేడుకలు మంగళవాం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో ఎంపీపీ గొర్లె విజయకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.శ్రీరాములు జెండాను ఎగరవేశారు. వారు మాట్లాడుతూ దేశం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఏపీ మోడల్‌స్కూల్, బంటుపల్లి ఆదర్శపాఠశాల, కేజీబీవీ, పైడిభీమవరం, రణస్థలం, కోష్ట హైస్కూల్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, జేఆర్‌పురం సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఆనందరావు, కనకారావు, ఎంఈవో త్రినాధరావు, ఏపీఎం సుజాత, ఏపీవో సత్యవతి పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ



ఎన్ఏసీఎల్ వద్ద జెండా ఎగువర వేస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల పంచాయతీ కార్యాలయం వద్ద

ఘనంగా కృష్ణాష్టమి ఉత్సవాలు

రణస్థలం: మండలంలోని రాధాగోవింద మందిరం, బంటుపల్లి సాయిబాబా మందిరం, పైడిభీమవరం తదితర గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాధాగోవింద మందిరంలో ఉదయం 5 గంటలకే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఉట్టి పండగా ఘనంగా జరిగింది. బంటుపల్లి, సత్యసాయిబాబా మందిరంలో యాదవ సామాజిక వర్గం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



రాధాగోవింద మందిరంలో కృష్ణునికి పూజలు చేసిన దృశ్యం

దుప్పలవలస అర్బన్ హౌసింగ్‌లో కలకలం

తోటపాలెం(ఎచ్చెర్ల): మండలంలోని తోటపాలెం పంచాయతీ దుప్పలవలస అర్బన్ హౌసింగ్ కాలనీలో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో కలకలం చెలరేగింది. ఐదుగురు కుర్రాళ్లు కారులో ఇక్కడి అర్బన్ హౌసింగ్ కాలనీలోనికి ప్రవేశించారు. దీన్ని గమనించిన కాలనీవాసులు వెంబడించగా ముగ్గురు వ్యక్తులు కారులో వెళ్లిపోగా, మిగిలిన ఇద్దరు పెయ్యలవానిపేట మీదుగా పరుగులు తీశారని స్థానికులు చెబుతున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అర్బన్ హౌసింగ్ కాలనీని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. దుప్పలవలస గురుకుల పాఠశాల వెనుక భాగం నిర్మానుష్యంగా ఉండడంతో మద్యం సేవించడానికి వచ్చి ఉంటారని పలువురు భావిస్తున్నారు. దొంగతనం చేయడానికే కాలనీలోనికి చొరబడ్డారని కాలనీవాసులు అనుమానిస్తున్నారు.

ఎన్నికలకు సిద్ధం కండి

పోలాకి: రానున్న ఎన్నికలకు టీడీపీ కార్యకర్తలంతా సైనికుల్లా సిద్ధంగా ఉండాలని మండల పరిషత్ అధ్యక్షులు తమ్మినాన లక్ష్మీభూషణ్ సూచించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లి వేణు అధ్యక్షతన మంగళవారం జరిగిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 65 బూత్ కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటివరకూ 46 ఏర్పాటు చేశామని మిగతా కమిటీలను ఈ నెల చివరివారంలోగా ఏర్పాటు చేస్తామన్నారు. సెప్టెంబర్ 1వతేదీన నుంచి గ్రామగ్రామన చైతన్య సభలు ప్రారంభిస్తున్నామన్నారు. సమావేశంలో పార్టీ పెద్దలు గొండు రామన్న, తమ్మినాన భూషణరావు, మిరియప్పల్లి వెంకటప్పలనాయుడు, లుకలాపు రాంబాబు, చిట్టి సింహాచలం, లావేటి కృష్ణ పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు.

నరసన్నపేట: స్వాతంత్ర్య ఫలాలు పూర్తి స్థాయిలో అందాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్థానిక ఎంపీడీవో, టీడీపీ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో మంగళవారం జరిగిన జెండా వందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ శిమ్మ పార్వతమ్మ, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఎంపీడీవో విద్యాసాగర్, సర్పంచ్ గొద్దు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

జమ్ము పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రెడ్డి సంధ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శిమ్మ పార్వతమ్మ, దేశవానిపేట పాఠశాల, బోర్డు ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల, వంశధార డివిజన్ కార్యాలయంలో ఈఈ అప్పారావు, అబ్కారీ శాఖ కార్యాలయంలో సీఐ శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్‌లో సీఐ పైడిపునాయుడు, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఎంవీ పద్మావతి, బాలికోన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యురాలు నేతింటి భారతి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏవో శ్రీనివాసరావు, పద్మావతి జూనియర్ కాలేజీలో కరస్పాండెంట్ పల్లి సూరిబాబు, జ్ఞాన జ్యోతి డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ రంగారావు, కృష్ణారావు, ఎంఎల్ఆర్ నాయుడు కాలేజీలో కరస్పాండెంట్ ముద్దాడ బాల భూపతినాయుడు, విజ్ఞాన్ విద్యానికేతన్‌లో ప్రిన్సిపాల్ ఇప్పిలి జగన్నాథరావు, జ్ఞానజ్యోతి స్కూల్లో ప్రిన్సిపాల్ భాస్కరరావు, విశ్వ భారతి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ ఈ.వేణుగోపాలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జోగంపేట పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు జామి వెంకట్రావు, జగన్నాథపురంలో పీస కృష్ణ, తామరాపల్లిలో సర్పంచ్ అన్ను అరుణ, జీసీహోంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, గీతాంజలి పబ్లిక్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాసరావు, సెయింట్ క్లారెట్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఫాదర్ ఆంథోని, రవీంద్ర భారతి పాఠశాలలో ప్రిన్సిపాల్ వాసుదేవరావు, నారాయణ విద్యాసంస్థల్లో ఏజీఎం రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కోమర్తిలో ఎంపీటీసీ సభ్యుడు కింజరాపు సూర్యనారాయణ, లకిమేరలో సర్పంచ్ శిమ్మ జగన్నాథం, మాకివలసలో సర్పంచ్ యాళ్ల వేణుగోపాలరావు, ఉర్లాంలో సర్పంచ్ జల్లు చంద్రమౌళి తదితరులు జెండాను ఏగురు వేశారు.



నరసన్నపేటలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బగ్గు, పోలాకి, జలుమూరులలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సారవకోటలో..



జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ కూర్మినాయుడు

సారవకోట: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు జామి ఈశ్వరమ్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం, శాఖా గ్రంథాలయం, సమీకృత వసతి గృహం ఆవరణలో సర్పంచ్ జోకి భానుమతి, బుడితి, అలుదు, సారవకోట, చిన్నకిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల, కేజీబీవీల్లో ఎంపీటీసీ సభ్యుడు కోనా వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్ఐ సీహెచ్ దుర్గాప్రసాద్, పీహెచ్‌సీలో వైద్యాధికారి తాడేల శ్రీకాంత్, సవరబొంతు ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో సర్పంచ్ బాద్ర లక్ష్మీనారాయణ, మాళువ ప్రాథమిక పాఠశాలలో పీఏసీఎస్ అధ్యక్షుడు నక్క రామరాజు, ధర్మలక్ష్మీపురం యూపీ పాఠశాలలో సర్పంచ్ కాళ్ళ సింహాచలం, తొగిరి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ నామగిరి శార్వాణి, గుమ్మపాడు ఆదర్శ పాఠశాలలో సర్పంచ్ కుమారుడు కత్తిరి వెంకటరమణలు జాతీయ పతాకాల్ని ఆవిష్కరించారు. కిన్నెరవాడ యూపీ స్కూలులో సర్పంచ్ తర లచ్చుము, బుడితి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ సారవకోట రామారావు, లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ పొదిలాపు కృష్ణారావు, బద్రి యూపీ పాఠశాలలో సర్పంచ్ మెండ బాలసూర్యప్రసాదరావు జాతీయ పతాకాల్ని ఆవిష్కరించారు.

టీడీపీ కార్యాలయంలో...

సారవకోట టీడీపీ కార్యాలయ ప్రాంగణంలో మండల అధ్యక్షుడు వరుదు రాఘవేంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు చిన్నికృష్ణంనాయుడు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో..

స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆపార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ జాతీయ జెండాను ఎగురువేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జలుమూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొయ్యాన సుశీలమ్మ, తహసీల్దారు కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యురాలు మెండ విజయశాంతి జాతీయ జెండాను ఎగురవేశారు. పాగోడు, కరవంజ, జలుమూరు బాలుర, బాలికలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోను, అల్లాడ, శ్రీముఖలింగం ఉన్నతపాఠశాలల్లోను జడ్పీటీసీ సభ్యురాలు మెండ విజయశాంతి జాతీయ జెండాను ఎగురవేశారు. చల్లవానిపేట సొసైటీలోను, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలోను సొసైటీ అధ్యక్షుడు వాన కనకయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దారు కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, ఎంపీడీవో పి.వాసుదేవరావు, ఎంఈవో బి.మాదవరావు, ఈవోపీఆర్డీ అప్పలనాయుడు, రెవెన్యూ పరిశీలకులు రావాడ త్యాగరాజు, చిన్నారావు, సర్వేయరు చిన్నప్పన్న, ఎంపీటీసీ సభ్యురాలు బగాది వరలక్ష్మి, ఏఎంసీ ఛైర్మన్ వెలమల చంద్రభూషణరావు, జన్మభూమి కమిటీ మండల సభ్యులు బగ్గు గోవిందరావు పాల్గొన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో జెండా వందన కార్యక్రమంలో బ్రాంచి మేనేజరు డీవీ రమణ, సీఈవో భాస్కరపట్నాయక్, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు స్టేషను ఆవరణలో హెచ్‌సీ కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆదినారాయణ, జలుమూరు, అచ్యుతాపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయా వైద్యాధికారులు నిహారిక, విజయలక్ష్మిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పోలాకి: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తమ్మినాన లక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో అలివేలు మంగమ్మ, ఏఎంసీ ఛైర్మన్ బైరి భాస్కరరావు పాల్గొన్నారు. పోలీస్ ఠాణావద్ద ఎస్ఐ అబ్రహం జెండాను ఎగురవేయగా విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు పలు విన్యాసాలు చేపట్టారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కల్పన, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్స్‌పాల్ ప్రసాదరావు, ప్రియాగ్రహారం జూనియర్ కళాశాల వద్ద సర్పంచ్ లావేటి కృష్ణ జెండా ఎగురవేశారు. విశ్వశాంతి ఉన్నత పాఠశాల, విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. ప్రగతి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ లావేటి కృష్ణ, ఎస్‌బీఐ కార్యాలయం వద్ద మేనేజర్ స్వాతి, సర్పంచ్ కల్పన, దీర్ఘాశి ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు మెండ శ్రీనివాసరావు జెండా ను ఆవిష్కరించారు. ప్రియాగ్రహారం, కోడూరు, పోలాకి, కేజీబీవీ వసతి గృహాల్లో సంబంధిత సర్పంచ్‌లు లావేటి కృష్ణ, కరుకోల రమేష్‌బాబు, లుకలాపు కల్పన జెండా ఆవిష్కరించారు. రాళ్లపాడు, ముప్పిడి పాఠశాలల్లో సర్పంచ్ ప్రతినిధి చిట్టిపావనీ సింహాచలం జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు సర్పంచ్ వితరణగా బూట్లు అందించారు. కింజరాపువానిపేటలో ఎంపీటీసీ మెండ శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు మెండ శ్రీనివాసరావు దీర్ఘాశి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజన పేట్లను అందజేశారు. ఈదులవలస ఆదర్శ పాఠశాలలో సర్పంచ్ ముద్దాడ జగన్నాథం జెండా ఎగురవేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



సెయింట్ క్లారెట్ పాఠశాల విద్యార్థుల నృత్యాలు



విశ్వశాంతి విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు

మబగాం పాఠశాల అభివృద్ధికి కృషి

మబగాం (పోలాకి): విద్యా ప్రమాణాల్లో మంచి ఫలితాలు సాధించిన మబగాం ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హామీ ఇచ్చారు. మబగాంలో పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాసుదేవరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బందితో సమీక్ష జరిపారు. ట్రిపుల్ ఐటీ సాధించిన నలుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే తన వంతుగా ఒక్కొక్కరికి రూ.4వేల వంతున రూ.20వేలు వితరణగా ప్రకటించారు. స్పందించిన ప్రధానోపాధ్యాయులు వాసుదేవరావు తన తండ్రి జగ్గారావు జ్ఞాపకార్థం పాఠశాల అభివృద్ధికి తన వంతుగా రూ.10వేలు, గ్రామంలో పెద్దలు మరో రూ.10వేలు, పాఠశాల నుంచి బదిలీపై తిలారు వెళ్లిన పీఈటీ లక్ష్మణరావు పాఠశాల విద్యార్థులకు క్రీడాపరికరాల నిమిత్తం రూ.5వేలు వితరణగా ప్రకటించారు. తొలుత ఎమ్మెల్యే పాఠశాల ప్రాంగణంలో జెండాను ఎగురవేశారు. పాఠశాల కమిటీ సభ్యుడు ధర్మాన లక్ష్మణదాస్, సర్పంచ్ అన్నపూర్ణ, ఎంపీటీసీ సభ్యురాలు తెలుగు పావని పాల్గొన్నారు.

చల్లవానిపేటలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

చల్లవానిపేట (జలుమూరు): చల్లవానిపేట అరుణోదయ విద్యాలయ సంస్థలో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 42 మంది రోగులను కంటి ఆపరేషన్లుకు ఎంపిక చేసినట్లు శంకర ఫౌండేషన్ వైద్యుడు ప్రధాన్ తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో వైజాగ్ శంకర ఫౌండేషన్ నేతృత్వంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. అరుణోదయ విద్యాలయ సంస్థ కరస్పాండెంట్ కేవీ నాయుడు సహాయ సహకారాలతో వైద్యశిబిరం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

పోలాకి వంతెన వద్ద షట్టర్ల ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పోలాకి: పోలాకి వైద్యశాల వద్ద నిర్మించిన వంశధార వంతెనకు షట్టర్లు ఏర్పాటు చేయకపోవడంపై ఆంధ్రజ్యోతిలో సోమవారం ప్రచురితమైన కథనానికి వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు మిరియప్పల్లి వెంకట అప్పలనాయుడు స్పందించారు. కూలీలను ఏర్పాటు చేసి మంగళవారం షట్టర్లను ఏర్పాటు చేశారు. వంశధార ఇంజనీర్ తిలక్, సంబంధిత నీటి సంఘం సభ్యులు, స్థానిక యువజన నాయకుల చొరవతో షట్టర్లు ఏర్పాటు చేశారు. దీంతో రైతులు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల వితరణ

జలుమూరు: మండలంలోని గుగ్గిలి పంచాయతీ పరిధిలోగల గుగ్గిలి, గుండువలస ప్రాథమిక పాఠశాలల్లో 1వ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులకు సర్పంచ్ ప్రతినిధి కరవంజ కూర్మారావు తన సొంత నిధులతో ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బండి ఎర్రన్న, గుగ్గిలి, గుండువలస పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు జి.రాము, బలగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలు ఆదర్శంగా ఉండాలి

నరసన్నపేట: సంక్షేమ వసతిగృహాలు ఆదర్శంగా ఉండాలని జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల అన్నారు. స్థానిక బీసీ బాలికల వసతిగృహంలో మంగళవారం నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ కార్యాక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ టెంక సూర్యప్రభ, ఉపాధ్యాయులు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

జలుమూరు: శ్రీముఖలింగంలోగల రాధా గోవిందస్వామి మఠంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు నవీన్‌దాస్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 12న బుక్‌చేసిన వారికి, ఈనెల 11న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు బుధవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి
రాజేశ్వరి - ఫిదా
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు రేపు

వీరఘట్టం: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో ఈనెల 17న అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఐసీడీఎస్ పీవో వి.రమాదేవి తెలిపారు. మహాదేవ వలస, బూరుగ, వండువ గ్రామాల ఆయా పోస్టులకు, దోసపాడులో కార్యకర్త పోస్టుకు ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారులు హాజరు కావాలన్నారు.

పనుకువసలో సత్సంగం

పనుకువలస (పాలకొండ రూరల్): పనుకువలసలో కృష్ణాష్టమిని పురస్కరించుకొని మంగళవారం దివ్య జీవన సత్సంగం నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ కార్యదర్శి శంభాన అప్పలనాయుడు, ఎన్వీ రమణ కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో తూముల కృష్ణంనాయుడు, టి.లక్ష్మి, గీతా భక్తులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమమే ధ్యేయం

● స్వాతంత్ర్య దినోత్సవంలో ఐటీడీఏ పీవో శివశంకర్



పతాకావిష్కరణ చేస్తున్న పీవో శివశంకర్

సీతంపేట: ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్నామని ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్.శివశంకర్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ.. ఐటీడీఏను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాటుపడుతున్నా మన్నారు. గిరిజనులకు ఆర్థిక చేయూతనందించే దిశగా అనేక ఆర్థిక రుణాలను అందిస్తున్నామన్నారు. గిరిజనులు ఆరోగ్యంగా ఉండేందుకు, పౌష్టికాహార లోప నివారణకు అనేక చర్యలను తీసుకుంటున్నట్టు వివరించారు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులకు వైద్య సహాయం అందించే దిశగా ఆసరా, గిరి ఆరోగ్య హస్తం వంటి కార్యక్రమాలను రూపొందించి అమలుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో 'నెలనెలా వెన్నెల' కార్యక్రమాన్ని రూపొందిం చామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విజ్ఞాన, విహార యాత్రలతో పాటు మానసిక వికాసం కలిగించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ స్వాంతంత్ర్య ఫలాలు అందరికీ దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో విశేష సేవలందించిన ఏటీడబ్ల్యూవో ఎం.మల్లికార్జునరావుతోపాటు 47 మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. వివిధ పోటీల విజేతలకు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఐటీడీఏ కార్యాలయం వద్ద అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎ.శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉరిటి రాధాకృష్ణన్, సీడీపీవో కార్యాలయంలో పీవో నాగరాణి, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ కె.రాము, పెద్దూరు ప్రభుత్వ పాఠశాల వద్ద హెచ్ఎం శ్రీరాములు, నెల్లి సత్యంనాయుడు పతకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ డీడీ ఎం.రోజా రాణి, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, ఎస్ఎంఐ



ఉద్యోగులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న పీవో, ఎమ్మెల్యే కళావతి

ఈఈ ఎస్.ఎస్.ఖాద్రా, ఏపీడీలు విజయ్‌కుమార్, గార రమణమ్మ, డోల లక్ష్మి, ఐటీడీఏ పరిపాలనాధికారి ఆనందరావు, మేనేజర్ నాగేశ్వరరావు, ఇతరశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమరయోధుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

పాలకొండ టౌన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంతో పాటు గ్రామాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో ఆర్.గున్నయ్య పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. త్యాగధనుల త్యాగాల ఫలమే ఈ స్వాతంత్ర్యమని, దీని ఫలాలను అందరూ పొందాల న్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వారా డ లక్ష్మి, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ పల్లా విజయనిర్మల, కమిషనర్ బాలాజీ ప్రసాద్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.మంగు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం.చంద్ర మౌళి, పెద్దకాపువీధి ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యుడు సామంతుల దామోదరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కోటదుర్గమ్మ ఆలయం, ఆటో స్టాండ్ల వద్ద నగరపంచాయతీ అభివృద్ధి కమిటీ సమన్వయకర్త పల్లా కొండలరావు, అటవీశాఖ కార్యాలయం వద్ద రేంజ్ అధికారి జగదీష్, ఎలైట్ కళాశాలలో కరస్పాండెంట్ కె.చౌదరి నాయుడు, డీఏవీ పాఠశాలలో పీడీకేరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పప్పల కృష్ణారావు, ఏరియా ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ జె.భాస్కరరావు, మార్కెట్



జెండా వందనం చేస్తున్న ఆర్డీవో గున్నయ్య

కమిటీ వద్ద ఏఎంసీ చైర్మన్ చింత సంగంనాయుడు జెండాను ఆవిష్కరించారు. రవీంద్రభారతి పాఠశాలలో వైద్యాధికారి రవీంద్ర కుమార్, వివేకానంద స్కూల్‌లో ప్రిన్సిపాల్ పారినాయుడు, నవోదయ స్కూల్‌లో ప్రిన్సిపాల్ కె.అప్పలనాయుడు, సత్యసాయి స్కూల్ వద్ద, తమ్మినాయుడు విద్యాసంస్థల వద్ద డైరెక్టర్ నారాయణమ్మ, మాజీ సైనిక ఉద్యోగుల సంఘ కార్యాలయం వద్ద సంఘ అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.



సీతంపేటలో విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



పాలకొండ నగరపంచాయతీ కార్యాలయంలో పతాకావిష్కరణచేస్తున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి



మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ



తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



వీరఘట్టం: తహసీల్దార్ కార్యాలయం వద్ద వందనం చేస్తున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్



శాంతి కపోతాలను ఎగురవేస్తున్న సర్పంచ్

ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు

భామిని: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో సంబరాలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.సత్యం పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం చూశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నిమ్మల మాస, జడ్పీ హైస్కూల్, కస్తూర్బా, మోడల్ స్కూల్స్‌లో జడ్పీటీసీ సభ్యుడు ఎస్.గోపాలరావు, ఆశ్రమ పాఠశాల, ఏపీజీవీ బ్యాంకు, యూపీ పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో సర్పంచ్ పి.దేవి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వై.సుందరరావు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితుడు బి.ఆనందరావు, బి.రవినాయుడు, వి.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు ఖండాపు జ్యోతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా తహసీల్దార్ ఎంవీరమణ, టీడీపీ నాయకుడు ఖండాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. వండువ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే వి.కళావతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పాలవలస గౌరీపార్వతి, పీహెచ్‌సీ ఆవరణ,



భామిని: తహసీల్దార్ కార్యాలయంలో గౌరవ వందనం

ఎం.రాజపురం, కత్తులకవిటి పాఠశాలల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ సైల రామారావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. మేజర్ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ జామి అనూరాధ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శాంతి కపోతాలను ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జామి లక్ష్మీనారాయణ, ఈవో ఐ.విశ్వనాథం పాల్గొన్నారు. రేగులపాడు పాఠశాల ఆవరణలో సర్పంచ్ జి.హైమావతి, కంబరవలస, నడుకూరు హైస్కూల్స్‌లో సర్పంచ్ యర్రాపాత్రుని జయశ్రీ, స్థానిక బాలురు, బాలికల హైస్కూల్‌లో జడ్పీ ఉపాధ్యక్షురాలు ఖండాపు జ్యోతి పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు ఎంవీ నర్సింగరావు, నాగమణి, పీడీ ఎస్.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విన్యాసాలు

పాలకొండ టౌన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివేకానంద పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలాపన, సాహస విన్యా సాలు ప్రదర్శించారు. విద్యార్థినీ విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌జి.పారినాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



పిరమిడ్ ఆకారంలో ప్రదర్శన

లోపాలను సవరించుకోవాలి

పాత శ్రీకాకుళం: మనలో ఉన్న లోపాలను మనమే సవరించుకోవాలని డాక్టర్ కె.సుధీర్ తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయంలో మాట్లాడుతూ నైతిక విలువలు పెంపొందించుకోవాలని యువతకు సూచించారు.అనంతరం అంబేద్కర్ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ప్రచారం నిర్వహించి యువతకు పారిశుధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతకు పెద్దపీట వేయాలన్నారు. ప్రతిఒక్కరూ స్వచ్ఛతకు కృషిచేయాలన్నారు.



శ్రీకూర్మం, గార పీహెచ్‌సీ, శ్రీబుద్ధా స్కూల్ వద్ద జాతీయపతాకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

గార: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎ.సింహాచలం, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గుండ అమ్మలు, గార లైబ్రరీ, ప్రాథమికపాఠశాల, జడ్పీ హైస్కూల్, ఎంపీజే బాలుర గురుకుల పాఠశాల, బాలుర వసతి గృహం, శాంతినికేతన్ కాన్వెంట్ వద్ద సర్పంచ్ బడగల వెంకటప్పారావు జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీకూర్మం, గార, కళింగపట్నం పీహెచ్‌సీల వద్ద అభివృద్ధి కమిటీ ఛైర్మన్లు మైగాపు ప్రభాకరరావు, కొంక్యాన రమణమూర్తి, పొట్నూరు విజయలక్ష్మి జాతీయజెండాను ఎగురవేశారు. కె.మత్స్యలేశం పరిధిలో శ్రీబుద్ధాస్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సర్పంచ్ మైలపిల్లి లక్ష్మీ జనార్దనరావు జెండా ఎగురవేయగా, పాఠశాల ఛైర్మన్ బి.ఎర్రన్న, స్థానిక పెద్దలు కెప్టెన్ మైలపిల్లి ఎర్రన్న, కెప్టెన్ మైలపిల్లి జనార్దనరావు, మైలపిల్లి రామారావు, మైలపిల్లి సాంబమూర్తి, ప్రిన్సిపాల్ నంద్యాల శ్రీనివాస్, బత్తుల గోవిందరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు దేశ నాయకుల వేషధారణతో అందరినీ అలరించారు. కళింగపట్నం, శ్రీకూర్మం, బూరవెల్లి, శాలిహుండం, బోరవానిపేట, తూలుగు, అంపోలు, అంబటివానిపేట మొదలైన పంచాయతీల్లో సర్పంచ్‌లు పొట్నూరు కృష్ణమూర్తి, బరాటం రామశేషు, మల్లా అగ్నేయ, కొంక్యాన ఆదినారాయణ, బోర మనోరమ, కొయ్యాన జగదీష్, జీవీ రమణమూర్తి, అంబటి అంబిక జాతీయ జెండాలను ఎగురవేయగా, గార పంచాయతీ కుమ్మరిపేట పాఠశాల వద్ద ఎంపీటీసీ సభ్యులు జల్లు రాజీవ్, కేజీబీవీ పాఠశాల వద్ద ఎంపీపీ గుండ అమ్మలు జాతీయ జెండా ఆవిష్కరించారు. పూసర్లపాడు, కొల్లివలస పాఠశాలల వద్ద సర్పంచ్ ప్రతినిధి అరవల మోహనరావు, ఎంపీటీసీ సభ్యులు ఆరవల రామకృష్ణ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. కె.మత్స్యలేశంలోని కేజీజే కళాశాల, వమరవిల్లి డైట్, గురుకుల పాఠశాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. గార పోలీస్‌స్టేషన్ వద్ద, మెరైన్‌పోలీస్‌స్టేషన్ వద్ద కూడా జాతీయ జెండాలను ఎగురవేశారు. దీపావళి పాఠశాల వద్ద ఎంపీటీసీ సభ్యులు జోగి అప్పలస్వామి, తూలురు యూపీ స్కూల్ వద్ద ఎంపీటీసీ సభ్యులు కొయ్యాన సంధ్యారాణి జెండాలను ఎగు రవేశారు. అంపోలు పంచాయతీ ఆడవరం పాఠశాల వద్ద జరిగిన వేడుకల్లో భవిత స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులకు భోజన ప్లేట్లను, గ్లాసులను అందజేశారు. స్థానిక పెద్దలు గుజ్జల సరస్వతి, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, శారద, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : మండలంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు వాడవాడలా నిర్వహించారు. మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వా తంత్ర్య జ్ఞాపకాలను నెమరవేసుకుని మిఠాయి పంచుకుని ఆనందంగా గడిపారు.

● మండల పరిషత్‌లో స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీపీ గొండు జగన్నాథరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జనకు నేతలు చేసిన త్యాగాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో బొడ్డేపల్లి శైలజ, ఈవోపీఆర్‌డీ నిశ్చల, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణ పాలిటెక్నిక్ కళాశాలలో ..

గూడేం గ్రామంలోని నారాయణ పాలిటెక్నిక్ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలను కళాశాల డైరెక్టర్ రెడ్డి నారాయణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భూపాల్ రావు,సన్యాసిరావు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● లంకాంలో ..

లంకాం గ్రామంలో స్వాతంత్ర్య వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎంపీటీ సభ్యులు చల్లా రాజారావు పతాకావిష్కరణ గావించా రు. వాకలవసలో కూడా ఆయన జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చిట్టి లలిత, పేడాడ శ్రీదేవి, మాజీ సర్పంచ్ జామి నాగరాజు తదితరులు ఉన్నారు.

సింగుపురంలో ..

సింగుపురం జడ్పీ ఉన్నతపాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు గొండు శంకరరావు పతాకావిష్కరణగావించారు. అనతంరం పాఠశాల ఆవరణలోని బాపూజీ విగ్రహానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జీవీ రమణమూర్తినాయుడు, మార్కెట్ కమిటీ డైరక్టర్ ఎండు రామారావు, మండల తెలుగుయువత అధ్యక్షుడు పంగ రమేష్, పిన్నింటి శ్రీనివాసరావు, డి.ఆ నందరావు, హెచ్‌ఎం చంద్రశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్‌అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలి

శ్రీకాకుళం లీగల్ : మహనీయుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలగీతాంబ అన్నారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని మంగళవారం జిల్లా కోర్టులో త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నెపు సత్యన్నారాయణ జెండా ఎగురవేసి వందనసమర్పణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలగీతాంబ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహనీయుల ఆశయసాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎందరో మహనీయుల త్యాగఫలమైన ఈ స్వేచ్ఛావాయువులను భావితరాలకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్.సి,ఎస్.టి కేసుల ప్రత్యేక న్యాయస్థాన న్యాయమూర్తి గోపాలకృష్ణారావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి పి.వరప్రసాదరావు, వినియోగదారుల ఫోరం న్యాయమూర్తి శ్రీరామమూర్తి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి శాంతిశ్రీ, మేధావుల ఫోరం అధ్యక్షులు పప్పల జగన్నాథరావు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కడగల రాంబాబునాయుడు, ఉపాధ్యక్షులు బెహరా తిరుమలరావు, కార్యదర్శి దామోదర్, కోశాధికారి తాలి లక్ష్మణరావు, లైబ్రరీ కార్యదర్శి త్రిపురాన వరప్రసాదరావు, సాంస్కృతిక కార్యదర్శి జగదీష్ సింగ్, మహిళా ప్రతినిధి సత్యవాణి ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జిల్లా పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల ఉన్నతన్యాయస్థాన న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకర్‌ను మంగళవారం ఆర్ ఎండ్ బి అతిథిగృహంలో జిల్లా బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈమేరకు ఆయనకుపుష్పగుచ్ఛాలను అందచేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ ఉద్యోగులు కూడా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసు వేళలు



శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలకు వెళ్లే ఆర్టీసీ సర్వీసుల వివవరాలు సమగ్రంగా మీకోసం

శ్రీకాకుళం నుంచి విజయవాడ వైపు...

బస్సు నంబర్	సమయం	బస్సు	ఊరు
2971	ఉ.5.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
2955	ఉ.6.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3090	ఉ.7.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3079	ఉ.8.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3048	ఉ.11.45	అల్ట్రాడీలక్స్	విజయవాడ
2974	సా.4.00	సూపర్‌లగ్జరీ	హైదరాబాద్
3088	రా.9.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3074	రా.9.30	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3055	రా.7.30	అల్ట్రాడీలక్స్	విజయవాడ
2924	రా.7.00	సూపర్‌లగ్జరీ	ఒంగోలు
2983	రా.8.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3050	రా.8.30	సూపర్‌లగ్జరీ	విజయవాడ
2969	రా.9.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
రాజమండ్రి వైపు వెళ్లే సర్వీసులు			
27068	ఉ.8.15	మెట్రో ఏసీ	రాజమండ్రి
2806	ఉ.8.45	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3105	ఉ.9.45	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3094	ఉ.10.40	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
27070	ఉ.11.45	మెట్రో ఏసీ	రాజమండ్రి
3092	మ.12.30	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3107	రా.10.30	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
27074	సా.4.45	మెట్రో ఏసీ	రాజమండ్రి
3098	రా.10.30	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
2808	రా.10.00	అల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3077	సా.6.39	అల్ట్రాడీలక్స్	భద్రాచలం
36542	సా.4.00	డీలక్స్	భద్రాచలం
కాకినాడ వైపు వెళ్లే సర్వీసులు			
3083	ఉ.7.00	అల్ట్రాడీలక్స్	రావులపాలెం
3103	ఉ.9.00	అల్ట్రాడీలక్స్	అమలాపురం
3085	ఉ.10.15	అల్ట్రాడీలక్స్	రావులపాలెం
27082	ఉ.10.55	మెట్రోఏసీ	కాకినాడ
2862	రా.8.15	అల్ట్రాడీలక్స్	ఆర్‌సీపీఎం
3096	రా.9.45	అల్ట్రాడీలక్స్	అమలాపురం
3109	రా.10.30	అల్ట్రాడీలక్స్	అమలాపురం
2808	రా.11.00	అల్ట్రాడీలక్స్	ఆర్‌సీపీఎం
రాజధాని ప్రాంతాలకు వెళ్లే సర్వీసులు			
3355	సా.4.00	అమరావతి ఏసీ	హైదరాబాద్
3363	సా.6.30	గరుడప్లస్ ఏసీ	హైదరాబాద్
2930	రా.7.30	ఇంద్ర ఏసీ	గుంటూరు

విచారణ కేంద్రం : 08942-223188
ప్రజా సంబంధాల అధికారి : 8341092999
డిప్యూటీ సీటీఎం : 9959225605